
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 144 | ది. 8-8-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 144 | Date : 8-8-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


## అన్నదాత అన్నం పెడితే...

# నేతన్న నాగరికత నేర్పాడు

- నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం
- సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్... 40 వేల షాపులకు ప్రయోజనం
- టీడీపీకి అండగా బీసీలు... గత ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గలేదు
- 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంగళగిరిలో వీవర్‌శాలను సందర్శించి, చేనేత కళాకారులతో సీఎం ముఖాముఖి






**మంగళగిరి,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు.

**ఈ నెల నుంచే ఉచిత విద్యుత్ అమలు..** చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీడీపీనే. 92,724 కుటుంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**చేనేత వైభవానికి పుట్టిల్లు మన తెలుగునేల..** చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టెలో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు.

**జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం..** గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేస్తున్నాం.

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

- సెప్టెంబర్ 9న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు
- నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 తుది గడువు
- 25న నామినేషన్ల ఉపసంహరణ




**న్యూఢిల్లీ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్టు చెబుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21న చివరి తేదీగా ప్రకటించింది. 22న నామినేషన్ల పరిశీలన, 25న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీ పేర్కొంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ జులై 21న ఆరోగ్య కారణాలతో ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. ఆయన పదవీకాలం వాస్తవానికి ఆగస్టు 2027 వరకు ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తికి పూర్తి ఐదేళ్ల పదవీకాలం ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం పార్లమెంటులోని ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎంపీలందరూ (ఎన్నికైనవారు, నామినేటైనవారు) పాల్గొంటారు. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతి ద్వారా ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి.

## తెలంగాణ విద్య రంగానికి సేవలు అందిస్తాం...

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అమిటీ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్
- స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగస్వాములవుతామని వెల్లడి...
- యూనివర్సిటీకి ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు



**ఢిల్లీ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** తెలంగాణ విద్యా రంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని అమిటీ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్స్‌లర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీకి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ యూనివర్సిటీ ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద తెలంగాణ ట్రాన్స్ కో ప్రతిపాదనలకు అనుమతి ఇవ్వండి

### -కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**న్యూఢిల్లీ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** టీఈఎస్‌ట్రాన్స్‌కో సంస్థ గ్రీన్ ఎనర్జీ కారిడార్ - దశ 3 కింద సమర్పించిన రాష్ట్రాంతర విద్యుత్ ప్రసరణ వ్యవస్థ ప్రతిపాదనలకు సంబంధించి అనుమతులు ఇవ్వడని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్లాల్ కట్టర్ ను గురువారం ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ దశలో సౌర విద్యుత్ సంస్థ మొదట తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో మొత్తం 13.5 గిగావాట్ల సామర్థ్యం గ్రీన్ పవర్ జోన్‌లను గుర్తించింది. వీటి ద్వారా విండ్, సోలార్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఎగుమతి చేయాల్సి ఉంటుందనీ డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. విస్తృతంగా చర్చించిన అనంతరం, భూమి లభ్యత మరియు పునర్వినియోగ విద్యుత్ సాధ్యతలను పరిగణనలోకి తీసుకొని, ఈ అర్. ఈ. జోన్‌ల సామర్థ్యం 19 గిగావాట్లకు పెంచినట్లు వివరించారు. ఇది రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలను కవర్ చేస్తోంది. ఈ సవరణకు అనుగుణంగా, తెలంగాణ ట్రాన్స్కో మొత్తం 19 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన 8 ట్రాన్స్‌మిషన్ పథకాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనను తయారు చేసి, దాని అంచనా వ్యయం రూ. 6,895 కోట్లుగా పేర్కొంటూ కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ కు సమర్పించిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ట్రాన్స్కో సంస్థ సమర్పించిన ఈ 8 పథకాల (జిల్లాల) ద్వారా 19 గిగావాట్ల విద్యుత్ నికాసానికి సంబంధించిన ప్రతిపాదనను వీలైనంత త్వరగా ఆమోదించవలసిందిగా కోరారు. ఇది రాష్ట్రంలో గ్రీన్ పవర్ అభివృద్ధిని మరియు గ్రిడ్ ఇంటిగ్రేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో సహాయపడుతుందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

## తెలంగాణ ప్రభుత్వం చేనేతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించనున్నది...

### -చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం వినూత్న పథకాలను రూపొందించి అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉందని చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన సభలో తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చేనేత,జౌళి, టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. చేనేత కార్మికులలో పొదుపు పెంపొందించడానికి 16శాతం తెలంగాణ ప్రభుత్వం నేతన్న పొదుపు పథకం ద్వారా చేనేత కార్మికుల ఖాతాలలో జమ చేస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా 38,000 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారు. దీనికోసం బడ్జెట్లో 100 కోట్లు కేటాయించారు. చేనేత కార్మికులకు సంవత్సరం పొడవునా ఉపాధి కల్పించడానికి తెలంగాణ నేతన్న భరోసా పథకాన్ని ప్రవేశపెట్టింది. జియో ట్యాగ్ మగ్గంపై పనిచేస్తున్న ప్రతి కార్మికునికి గరిష్టంగా సాలీనా 18000, అనుబంధ చేనేత కార్మికునికి సాలీనా 6000 మంజూరు చేయడం జరుగుతుంది. ఈ పథకం సహకార రంగంలోని చేనేత కార్మికులకు, సహకారేతర రంగంలోని చేనేత కార్మికులకు కూడా వర్తిస్తుందని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ పథకం అమలుకై బడ్జెట్లో 48 కోట్లు కేటాయించామని దీనివల్ల 40,000 మంది కార్మికులు లబ్ధి పొందుతారని అన్నారు. నేత కార్మికుల మరణానంతరం వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేతన్న భీమా పథకాన్ని రైతు భీమా తరహాలో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఈ పథకంలో భీమా కాలంలో లబ్ధిదారులు మరణించినట్లయితే వారి నామిని ఖాతాకు 10 రోజులలోపే ఐదు లక్షలు డిపాజిట్ చేయడం జరుగుతుంది. ఈ పథకం కోసం బడ్జెట్లో 15 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటివరకు ఈ పథకంలో 45,834 మంది చేరారని తుమ్మల చెప్పారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులను రుణభారం నుండి తప్పించి రుణ విముక్తులను చేయాలనే ఉద్దేశంతో చేనేత కార్మికుల రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టింది. చేనేత వస్త్రాల ఉత్పత్తి కోసం చేనేత కార్మికులు తీసుకున్న అప్పు 01-04-2017 నుండి 31-03-2024 వరకు ఒక లక్ష వరకు బకాయి పడిన చేనేత రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని దీనికోసం 33 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

**చేనేత దినోత్సవ వేడుకలు :** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు, చేతివృత్తుల వారికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులు అందజేస్తోంది. ఈ సంవత్సరం 33 మంది నేత, డిజైనర్లకు అవార్డుల అందజేస్తున్నారు. ఈ జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళీ శాఖ, హస్తకళల అభివృద్ధి సంస్థల ద్వారా చేనేత వస్త్ర ప్రదర్శన, కళాఖండాల ప్రదర్శనతో పాటు అమ్మకాలను (ఎగ్జిబిషన్) ఏర్పాటు చేశారు. తెలంగాణలోని పోచంపల్లి, ఇక్కత్, గద్వాల్, నారాయణపేట, గొల్లభామ, కాటన్, పట్టు చీరలు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్, షర్ట్స్, డ్రెస్ మెటీరియల్ లను అమ్మకానికి ఈ ఎగ్జిబిషన్లో పెట్టారు. ఈ వస్త్రాల కొనుగోలుపై 30% రిబేటు అందజేస్తున్నారు. అత్యంత వైభవంగా ఈ జాతీయ చేనేత దినోత్సవం చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ ఆధ్వర్యంలో జరిగింది. సంబంధిత శాఖలో ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొనగా కొనుగోలుదారులు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపారు.


మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ

A.S. No. 71/2024

Between :-

గుండు విజయగీత ... అప్పిలెంటు

మరియు

1). గుండు సతీష్ చంద్రబాబు, వగైరాలు ... రెస్పాండెంట్స్

To

దూడల సుచిత్ర, భర్త : శ్రీనివాసరావు, ప్రోపర్టీస్, R/o. ఫ్లాటు నెం. 501, చంద్ర టవర్స్, D.No. 32-2-10, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ.

... రెస్పాండెంట్ No. (3)

పై నెంబరు అప్పీలులో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ది. 22-8-2025వ తేదికి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. కావున పై కోర్టులో, పై తేదిన ఉదయం 10-30 గంటలకు మీరు గానీ, న్యాయవాది ద్వారా గాని స్వయముగా హాజరు అయి ఏమైన ఆక్షేవణలు ఉన్న ఏడల తెలుపుకోవలెను. లేని ఏడల మీ వరోక్షమున ఈ అప్పీలును తీర్మానించబడునని తెలియు జేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

**వాయిదా తేది : 22-08-2025**

ఇట్లు

T. BHAIR RAJU
Advocate
Flat No. GF-1,
MAK Grandeur Apartments,
Brahmaiah Pantulu Street,
Satynarayanapuram,
Vijayawada-520 011.
07-08-2025


## ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం



**విజయవాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఏపీలో ఏసీబీ కి భారీ తిమింగలం చిక్కింది. విజయవాడలో లంచం తీసుకుంటూ గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ అబ్బవరపు శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు చిక్కారు. గుత్తేదారు కృష్ణంరాజు నుంచి రూ.25లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల బిల్లులు చెల్లించేందుకు శ్రీనివాస్ భారీగా లంచం డిమాండ్ చేశారు. గుత్తేదారు ఆయనకు ఇప్పటికే రూ.25లక్షలు చెల్లించారు. మరో రూ.25లక్షలు ఇవ్వాలని శ్రీనివాస్ కోరడంతో కృష్ణంరాజు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు వలపన్ని ఈఎన్‌సీని పట్టుకున్నారు.


# దేవాదాయ ధర్మాదాయ శాఖ

కృష్ణా జిల్లా గూడూరు మండలం గూడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాధవ స్వామి దేవస్థానమునకు చెందిన భూములు ఈ దిగువన ఉదహరించిన విధముగా టెండర్-కం-బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించబడును.

| నంఖ్య | గ్రామం | మండలం | R.S. No. | Extent | స్థలం |
|---|---|---|---|---|---|
| 1. | కంచడం | బంటుమిల్లి మండలం | 85<br>110/1,2<br>87/1 | 24-57 | గ్రామపంచాయితీ ఆఫీసు, కంచడం<br>ది. 18-08-2025<br>మధ్యాహ్నం 2-00 గంటలకు |
| 2. | గూడురు | గూడురు మండలం | 292/1,2 | 19-66 | శ్రీ మాధవ స్వామి దేవస్థానము వద్ద<br>ది. 18-08-2025<br>ఉదయం 10-00 గంటలకు |

ఇతర వివరములకు దేవస్థానము అధికారులను సంప్రదించి తెలుసుకోవలెను.

ఇట్లు

గూడూరు

**కలపటపు నవరంగ్ కిషన్**

(ఫౌండరు ఫ్యామిలీ మెంబర్)

తేది : 07-08-2025


## మన సంస్కృతీ వైభవ ప్రతీక చేనేత

### -చేనేత & వస్త్రాల కమిషనర్ జి.రేఖా రాణి



**విజయవాడ, ఆగష్టు 7 (వార్తాప్రభ) :** భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీకగా నిలిచిన మరియు స్వదేశీ చేనేత ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించిన స్వదేశీ ఉద్యమాన్ని గుర్తుచేస్తుంది జాతీయ చేనేత దినోత్సవం అని చేనేత మరియు వస్త్రాల కమిషనర్ రేఖా రాణి తెలిపారు. గురువారం విజయవాడ మాచవరంలోని వీవర్స్ సర్వీస్ సెంటర్‌లో జరుపుకున్న జాతీయ చేనేత కార్యక్రమాన్ని చేనేత & వస్త్రాల కమిషనర్ జి. రేఖా రాణి ప్రారంభించారు. అనంతరం చేనేత & వస్త్రాల కమిషనర్ జి. రేఖా రాణి మాట్లాడుతూ ఈ ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం గుర్తించారన్నారు. అందుకే ప్రతి ఏడాది ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖలోని చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం కింద పనిచేస్తున్న విజయవాడలోని వీవర్స్ సర్వీస్ సెంటర్, 2025 జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మాస్టర్ వీవర్లు మరియు భారతదేశ గొప్ప చేతివృత్తుల వారసత్వానికి నివాళులర్పించడం గొప్ప విషయమన్నారు. విజయవాడలోని వీవర్స్ సర్వీస్ సెంటర్‌లో జాతీయ చేనేత దినోత్సవ వేడుక భారతదేశ సాంప్రదాయ చేనేత నేత కళను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసిందన్నారు. చేనేత మరియు వస్త్రాలను ధరించడంలో గర్వ భావాన్ని ప్రేరేపించడం, ఈ అకాల సృష్టిల సాంస్కృతిక ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం గా రేఖా రాణి పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రధాన కార్యక్రమం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో భారతదేశం అంతటా ఉన్న నేత కార్మికులు మరియు విద్యార్థులతో జరుగుతుందన్నారు. విజయవాడలో ప్రధాన కార్యక్రమంతో పాటు, ఈ కార్యాలయం పెడన హ్యాండ్లూమ్ పాకెట్, కృష్ణా జిల్లా, మంగళగిరి హ్యాండ్లూమ్ పాకెట్, గుంటూరు జిల్లా, వెంకటగిరి హ్యాండ్లూమ్ పాకెట్, తిరుపతి జిల్లా మురమండ హ్యాండ్లూమ్ పాకెట్, తూర్పు గోదావరి జిల్లా & ఇసుకపల్లి హ్యాండ్లూమ్ పాకెట్, బాపట్ల జిల్లాలలో 5 కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేశారన్నారు. ఈ సంవత్సరం, ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురు వ్యక్తులు జాతీయ అవార్డులను ప్రదానం చేశారన్నారు. వారిలో లక్కా శ్రీనివాసులు, వెంకటగిరి - సంత్ కబీర్ అవార్డు, కర్నాటి మురళి, పల్నాడు జాతీయ అవార్డు, జుజారే నాగరాజు, ధర్మవరం జాతీయ అవార్డు లను గౌరవనీయులైన భారత ప్రభుత్వ జౌళి శాఖ మంత్రి భారతదేశ సాంస్కృతిక గుర్తింపు మరియు సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి సాంప్రదాయ చేనేత ఉత్పత్తులను సంరక్షించడం మరియు ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను గిరి రాజ్ సింగ్ నొక్కి చెప్పారు. పాల్గొన్న వారికి మరియు ఇతర ప్రముఖులకు భారతదేశ చేనేత వస్త్రాలపై లఘు చిత్రాలను ప్రదర్శించారన్నారు. 2024 సంవత్సరానికి ఎంపిక చేసిన నేత కార్మికులకు భారత జౌళి మంత్రి చేనేత అవార్డులను కూడా అందించారన్నారు.

## జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి



**విజయవాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను దేశవ్యాప్తంగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన స్వస్థలం విజయవాడ. 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, అప్పటి నుండి ప్రాక్టీస్ చేస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. అప్పటి నుంచి ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి ప్రాక్టీస్‌ను కొనసాగిస్తున్నారు. బలమైన, సమర్థవంతమైన జీఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గడంతో పాటు, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం కూడా పెరుగుతుంది. ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం ద్వారా, జీఎస్టీకి సంబంధించిన వివాదాలను మరింత వేగంగా, నైపుణ్యంతో, తక్కువ భారం కలిగించే విధంగా పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది త్వరగా కేసుల పరిష్కారానికి, ఉన్నత న్యాయస్థానాలలో కేసుల సంఖ్య తగ్గడానికి, ఒక స్థిరమైన పన్నుల వాతావరణానికి దారితీస్తుంది. వివాదాలు సకాలంలో, నిష్పక్షపాతంగా పరిష్కరించబడతాయని వ్యాపారులకు నమ్మకం కలిగినప్పుడు, వారు మరింత ఆత్మవిశ్వాసంతో పనిచేయగలుగుతారు. ఇది మొత్తం పన్నుల వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తుంది.

## బంగ్లా స్కూల్ ను సందర్శించిన ఫుడ్ కమిషనర్



**పెడన,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాపరెడ్డి గురువారం నాడు పెడన పట్టణం లోని 12 వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగ్లా స్కూల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. రికార్డులు రిజిస్టర్లు వెరిఫై చేశారు. రైస్ గుడ్లు చిక్కి స్టాక్ ను వెరిఫై చేయించారు. విద్యార్థులను మధ్యాహ్న భోజనానికి సంబంధించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రికార్డులు రిజిస్టర్లు మధ్యాహ్న భోజన అమలు చక్కగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయిని జి భాగ్యలక్ష్మి ని అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డి వై ఈ ఓ బివిస్ శేఖర్ సింగ్ ఎం ఇ ఓ -1 ఎన్ సలోమి ఎం ఇ ఓ -2 వై వి హరనాథ్ ఎస్ ఎం సి వైస్ చైర్మన్ ఎండీ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ వి పల్లిలో దోమల నివారణకు చర్యలు



**పెడన,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** గూడూరు మండలం రామానుజ వత్తర్లపల్లి గ్రామంలో సీజనల్ డిసీజెస్ ప్రభల కుండా ముందస్తు చర్యగా గ్రామంలో దోమల నివారణ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఎబెట్ లిక్విడ్ ప్రతి ఇంటికి పిచికారీ చేయడం జరిగినది. దీనిలో భాగంగా డోర్ టు డోర్ ఫీవర్ సర్వే చేయడం జరిగినది. దోమల నివారణకు గ్రామ ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ చేయడం జరిగినది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవీన్ కుమార్ లోకల్ పెద్దలు జమదగ్ని ఎం శ్రీనివాసరావు సిద్దు మెడికల్ డిపార్ట్మెంట్ స్టాఫ్ హెల్త్ అసిస్టెంట సుబ్రహ్మణ్యం,సిహెచ్ఓ పావని ఏఎన్ఎం నాగశ్రీ ఆశా రజిని పాల్గొనడం జరిగినది.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జగిత్యాల జిల్లా కలెక్టర్..





**మోపిదేవి/అవనిగడ్డ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఉభయ తెలుగు రాష్ట్రాల లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కృష్ణాజిల్లా,మోపిదేవి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారిని సతీసమేతంగా తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దర్శించుకున్నారు . స్వామి దర్శనానికి ఆల యానికి వచ్చిన కలెక్టర్ బి.సత్యప్రసాద్ దంపతులకు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసిన అనంతరం గర్భాలయం లో కొలువుదీరిన స్వామివారిని,దేవేరులను దర్శించుకున్న కలెక్టర్ దంప తులు ప్రత్యేక పూజలు జరిపించారు.వేద పండితుల వేద ఆశీర్వచనాలు అందించిన అనంతరం కలెక్టర్ దంపతులకు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు.

## పుట్టగుంట ఫామ్ హౌస్ ని సందర్శించడం ఆనందాన్నిచ్చింది

**-మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్‌లో విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్‌కుమార్ ఫామ్ హౌస్ ని సందర్శించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. పుట్టగుంట సతీష్ కుమార్ ఆహ్వానం మేరకు గురువారం మధ్యాహ్నం హనుమాన్ జంక్షన్ లో పుట్టగుంట ఫాం హౌస్ ను మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఆంధ్రా హాస్పటల్ ఎం డి రమణ మూర్తి , స్థానిక ప్రముఖు లు పుట్టగుంట తో కలసి సందర్శించారు. ఈ ప్రాంతానికి చెందిమిత్రులందరినీ ఒకే చోట కలవడం సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఆహ్లాదకరమైన గ్రామీణ వాతావరణంలో పాడి పశువులు, ఆవులు సంరక్షణ, ప్రకృతి పరిరక్షణలకు ప్రాధాన్యతనిస్తూ ప్రకృతితో మమేకమవుతున్న ఆ వాతావరణం చూసి మనసు సంతోషమయ్యిం దన్నారు. ఆశాజ్యోతి స్కూల్ కు చెందిన అక్కడ ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఫామ్ హౌస్ లో ఉన్న శ్రీ కృష్ణ భగవానుడి దేవాలయంలో పూజలు చేశారు. ముందుగా పుట్టగుంట వెంకయ్య నాయుడు కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. జ్ఞాపిక అందించారు. అక్కడ ఉన్న పత్రికా విలేకరులను పేరు పేరున పరిచయ కార్యక్రమం చేశారు. విలేఖర్లతో కలసి ఫోటో తీఇంచుకున్నారు. పుట్టగుంట పరిచయ కార్యక్రమం లో బాగంగా గ్రామీణ ప్రాంతం లో హాస్పిటల్ పెట్టి సేవలందించాలని అనుకోవటం అభినందించదగ్గ విషయమని అన్నారు. మెడివ్యాలి ఎం డి, చక్రవర్తి ని ప్రశంసించారు. స్థానిక ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు, లయన్స్ మాజీ గవర్నర్లు , లయన్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.

## వీడిన తల్లి, ఇద్దరు చిన్నారుల హత్యల ఘటన

- ప్రియుడే నిందితుడు
- కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, ఆగష్టు 7 (వార్తాప్రభ) :** సామర్లకోటలో సంచలనం కలిగించిన తల్లి,ఇద్దరు కుమార్తెల హత్య కేసులో ప్రియుడే నిందితుడని కాకినాడ జిల్లా పోలీసులు నిర్ధారించారు. ఈ హత్యలకు తల్లి ప్రియుడుతో ఏర్పడిన వివాహేతర సంబంధమేనని పోలీసులు తెలిపారు. ఈనెల మూడవ తేదీన సామర్లకోటలోని సీతారామ కాలనీలో నివాసం ఉండే ములపర్తి మాధురి(29, ఆమె ఇద్దరు కుమార్తెలు పుష్ప కుమారి (8), ఫైజీ జెస్సిలోనల(6)లు హత్యకు గురై రక్తపు మడుగులో పడి చనిపోయారని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎవరో ప్రవేశించి హత్య చేసి వెళ్లిపోయారని మృతురాలి మాధురి తల్లి ఎల్లా మేరీ సామర్లకోట పోలీసులకు ఫిర్యాదును అందించింది. మేరీ ఇచ్చిన ఫిర్యాదుపై సామర్లకోట పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో వెల్లడైన విషయాలను తల్లి, కుమార్తెల ముగ్గురు హత్యలకు గల కారణాలను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ గురువారం కాకినాడలో ఉన్న తన కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ సామర్లకోట కొత్తపేటకు చెందిన తలే సురేష్ ట్రక్కు ఓనర్ కం డ్రైవరుగా పనిచేస్తున్నాడని అతనికి మాధురితో గత రెండేళ్ల నుంచి వివాహేతర సంబంధం కలిగి ఉందని ఆమె కుటుంబ అవసరాలు తీరుస్తూ సహకరించేవారన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో మృతురాలు మాధురికి సురేష్ సుమారుగా రూ.7 లక్షలను ఆమెతో పాటు, ఆమె కుటుంబ సభ్యులకు ఖర్చుపెట్టడంతో వీరి మధ్య తరచుగా వివాదాలు రేగడం మృతురాలు తన భర్త నుంచి దూరంగా తీసుకు వెళ్లిపోవాలని పేచీ పెట్టడంతో సురేష్ కు విరక్తి చెందిందన్నారు. సురేష్ మాధురి వ్యవహారం అతని భార్యకు తెలియడంతో ఆమె నుంచి ఒత్తిడి అధికమవ్వడంతో మాధురిని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. రెండో తేదీ రాత్రి 10గంటల తర్వాత మాధురి తన భర్త లేడు రమ్మని పిలవగా ఇదే అదనుగా భావించి సురేష్ అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న దుడ్డు కర్రను లారీలో నుండి తీసుకుని వెళ్లి ఇంటి గుమ్మం వద్ద వెనుక పెట్టి ఇంటిలోనికి ప్రవేశించి కొంతసేపు వీరు మాట్లాడుకున్నారన్నారు. ఆ తర్వాత సురేష్ మాధురిల మధ్య బంగారు వస్తువులు, వాషింగ్ మిషన్ కొనమని గొడవపెట్టి తిట్టగా సురేష్ అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న దుడ్డు కర్రను వెనక గుమ్మం వైపునకు వెళ్లి పట్టుకుని వచ్చి తలపై బలంగా మోది చంపినట్లు ఎస్పీ చెప్పారు. ఆ సమయంలో కేకలు విని నిద్రనుండి లేచిన ఇద్దరు చిన్నారులు పుష్ప కుమారి, ఫైజీ జెస్సిలోన లను కూడా బలంగా తలపై బాది చంపి ఆ తర్వాత ఇంటిలో దాచి ఉంచిన బంగారు నగలు, మాధురికి చెందిన రెండు సెల్ఫోన్లు,దుడ్డు కర్రను పట్టుకుని ఇంటి వెనుక వైపు నుండి బయటకు వచ్చి లారీ ఎక్కి కాకినాడ యానాం మీదుగా లారీలో వెళ్లిపోయారన్నారు. తనపై అనుమానం వచ్చిందని తెలిసి కేసు విషయంపై ఒక న్యాయవాది సలహా తీసుకోవాలని వచ్చిన సురేష్ ను గురువారం సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో అరెస్టు చేసామని ఎస్పీ చెప్పారు.ముద్దాయి సురేష్ నుండి లారీ, 2లక్షల 50 వేల విలువ చేసే బంగారు వస్తువులు, అతను సెల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన దుడ్డుకర్రను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ కేసు వేగంగా చేదనలో సహకరించిన పోలీసు విభాగాలను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డిఎస్పీ డి శ్రీహరి రాజు, ఎస్బీ డిఎస్పీ కెవివి సత్యనారాయణ, పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్. అంకబాబు, సామర్లకోట సిఐ ఏకే కృష్ణ భగవాన్, తుని ఎస్సై జే.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్




**తిరువూరు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** తిరువూరు వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్. పులివెందుల రూరల్ జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో బీసీ నాయకుడు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రామలింగారెడ్డి పై హత్య యత్నాన్ని ఖండించారు. కక్షపూరిత రాజకీయాలకు కూటమి ప్రభుత్వం తెరలేపి ంది..కుప్పం రూరల్ లో గత ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా వైసిపి గెలిచింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకుల్ని తిరువూరుతో సహా అక్కడదించారు.. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఇక్కడ గంజాయి, ఇసుక దోపిడీని అరికట్టలేక అక్కడికి వెళ్లి ఏం సాధిస్తారు..జడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైసిపి గెలుస్తుంది..కూటమి ప్రభుత్వానికి తగిన శాస్తి జరగక తప్పదు..వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు కడప జిల్లాలో మరువలేని.. ఓట్లు రిగ్గింగ్,బూత్ క్యాప్చరింగ్ చేయాలని కుట్రలతో ఏపీ లోని చాలామందిని డంప్ చేశారు,అయినా మీకు భంగపాటు తప్పదు. మీరే రౌడీయిజంగా పనిచేస్తూ ప్రచారాల్లో దాడులు చేస్తున్నారు.అక్కడున్న వైసిపి శ్రేణులు తిరగబడితే ఎంతో సేపు పట్టదు.. వైయస్ రాజారెడ్డి కేసుల్లో నిందితులుగా ఉన్న ముద్దాయిలు సైతం స్వేచ్ఛగా తిరుగుతున్నారు..వాళ్ళ కుటుంబం మీద పోటీ చేసిన నాయకులు బీటెక్ రవి, పార్థసారధి రెడ్డి లు సైతం అక్కడ స్వేచ్ఛగా ఉన్నారు. వైసీపీ శ్రేణులు తిరగబడితే పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుంది..ఖబర్దార్,జాగ్రత్త అని హెచ్చరించారు..

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ పి.జె. సుధాకర్

- పలు ప్రజా, జర్నలిస్టుసంఘాలునివాళి



**విశాఖపట్నం,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో కన్నుమూసిన సమాచార,ప్రసార శాఖ మాజీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.జె. సుధాకర్ కు పలు జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలనేతలు నివాళు లర్పించారు.విశాఖ నగరంలోని చిన ముషిడి వాడ ప్రాంతంలో గల ఆయన నివాసంలో గురువారం ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ ఎస్. వి. రమణ, ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ (ఐడిజెఎన్) రాష్ట్ర అధ్యక్షుడు టి. నానాజీ, పిఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రోహిణి, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఏ )అధ్యక్షుడు పి. సత్యనారాయణ,కుమార్, సన్యాసమ్మ తదితరులు పాల్గొని పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 డిగ్రీలకు పైగా సంపాదించి నిత్య విద్యార్థిగా ఆయన ఎంతో విజ్ఞానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన సంపాదించిన డిగ్రీలు కేవలం ఆయన కీర్తి,ప్రతిష్టల కోసం కాకుండా అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా పేదలు, బహుజనులు,మైనారిటీల అభివృద్ధికి ఎంతో దోహద పడాలని భావించి దానికోసం కృషి చేసిన ప్రజాపక్షపాతి ఆయన అన్నారు.దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, పిఐబి విభాగాలలో ఆయన ఎంతో నిబద్ధతతో పనిచేసే అనేకమంది ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం, న్యాయం వ్యవస్థ,జర్నలిజం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం లాంటి చట్టాలపై ఎంతో పట్టు కలిగిన వ్యక్తి ఆయనని,ప్రజలకు హక్కులు దగ్గర చేర్చడం కోసం ఎన్నో ఉపన్యాసాలు, ఆయా చట్టాలపై అనేక పుస్తకాలు ముద్రించారని పేర్కొన్నారు. అనేక తరగతుల ప్రజలు సాగిస్తున్న ఉద్యమాలలో భాగంమై వాటికి సంఘీభావం తెలిపిన నేపథ్యం ఆయనలో చూడ వచ్చని పేర్కొన్నారు. ఉద్యోగ సమయంలోనూ, తర్వాత ఎవరికి తలవంచగా నిజాన్ని నిర్భయంగా చెప్ప గలిగే ధైర్యశాలని కొనియాడారు .ఆయన ఉన్నత ఉద్యోగం చేస్తూ కూడా తన కింద పనిచేసిన చిరుద్యోగి రావూరి భరద్వాజ సాహిత్యంపై గొప్ప పుస్తకాన్ని రాసి తిరిగి ఆయనకే అంకిత ఇచ్చిన, డిగ్నిటీ ఆఫ్ లేబర్ అనేదానికి అర్థం ఇచ్చిన మానవతావాది సుధాకర్ అని కొనియాడారు. ఆ తర్వాత కాలంలో రావూరి భరద్వాజకు జ్ఞాన పీట్ అవార్డు లభించిందని చెప్పారు.

## జిల్లా స్థాయి పోటీలకు టి జె పి యస్ విద్యార్థులు ఎంపిక



**గుంటూరు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ క్రీడా పాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఈనెల ఆగస్టు 29 నిర్వహించు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని టి జె పి యస్ కళాశాల లో ఈరోజు నిర్వహించిన అండర్ 22 పురుషులకు మరియు మహిళలకు నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో,వాలీబాల్, అతేలెటిక్స్ సెలక్షన్స్ లో మా కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం చాలా సంతోషకరమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి తెలిపారు. ఖో ఖో క్రీడలో బి వెంకట రామయ్య, వి నరేంద్ర, తేజ, వాలీ బాల్ లో కౌషిక్, రాకేష్, శివ గోపి, కార్తికేయ, ఇసాక్, యస్ కె పర్వీన్, అతెలిటిక్స్ లో జి వి వి నాని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు కళాశాల అధ్యక్షులు శ్యాం సుందర్, సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం, పాలక వర్గ సభ్యులు పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ ఏ భానుమురళి, వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవరావు, ఇంటర్మీడియట్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్, గుంటూరు జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, కోచ్ ఆర్ శివాజి లు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ కేశినేని విందులో పాల్గొన్న ఎన్నారై గిరిబాబు



**విస్సన్నపేట,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎన్నారై గిరిబాబు న్యూఢిల్లీలోని స్టేషన్ క్లబ్ ఆఫ్ ఇండియా నందు జరిగిన మర్యాద పూర్వక విందు కార్యక్రమంలో ఎంపీ కేశినేని( చిన్ని )శివనాథ్ తో ఎన్నారై వల్లభనేని గిరి బాబు పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గ టిడిపి నాయకుడైన ఆయన గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కూటమి పార్టీల గెలుపుకు గిరిబాబు మరపురాని మరువలేని మధురమైన మహోన్నత సేవలు అందించిన విషయం అందరికీ తెలిసిందే. గుడిలకు బడులకు చర్చిలకు మసీదుల కు ప్రమాదాలు జరిగి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అపాన హస్తం అందించటం అదే గొప్ప వరమై టిడిపి గెలుపుకు పరమపద సోపానం అయినట్టు రాజకీయ మేధావులు అంటున్నారు.

## ఆగస్టు 15 మాంసం అమ్మకాలు చేయవద్దు మున్సిపల్ కమిషనర్



**తిరువూరు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** పట్టణ ఆగస్టు 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో మాంసం దుకాణదారులు 15వ తారీకు పూర్తిగా బంద్ చేయాలి ఎవరైనా షాపులు బంద్ చేయకుండా మాంసం విక్రయించటం జరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి షాపు లైసెన్స్ రద్దు మున్సిపాలిటీ పరిధిలో వారి షాపును రద్దు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మనోజ హెచ్చరించారు

## బీసీ లంటే అలుసా.... సత్తా చూపిస్తాం....

- హెచ్చరించిన ఏలూరు జిల్లా వైసిపి అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు సాయిల స్వాతి యాదవ్



**ఏలూరు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** బీసీల మీద దాడులు జరుపితే చూస్తూ ఊరుకోబోమని వైసిపి అంగన్వాడి మహిళా విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షురాలు సాయిల స్వాతి యాదవ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆమె గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి శాసనమండలి సభ్యుడు రమేష్ యాదవ్ పై కూటమి గుండాలు లు చేసిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని అన్నారు. బీసీలుతో పెట్టుకుంటే తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. కూటమి నాయకులు ఇటీవల వైసీపీ నాయకులు మీద దాడులు చేయడానికి ఆమె ఖండించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు దాడులు చేసిన నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని స్వాతి అన్నారు.

## సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ




**పెడన,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** సుఖీభవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అద్దంకి నాగ శంకర్ ఆధ్వర్యంలో గురువారం పెడన ప్రాంతంలోని నిరుపేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ – "జడ్డిరి సోమేశ్వరి పుట్టినరోజు సందర్భాన్ని సార్థకంగా మార్చేందుకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టాం. అంగరంగ వైభవంగా వేడుకలు చేసుకునే బదులు, నలుగురికి ఆకలి తీరుస్తే ఎంతో గొప్ప పనిగా భావించాలి," అని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తి ఉన్న దాతలు సుఖీభవ ఫౌండేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నారగని గంగాధర్, పడమట సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అంపాపురం పతంజలి ఫుడ్స్ రక్తదానం చేసిన కార్మికులు




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** పతంజలి ఫుడ్స్ అంపాపురం లో పూజ్య రాందేవ్ బాబా ఆశీస్సులతో సంస్థ జనరల్ మేనేజర్ టి వి రమణ 64 వ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల రక్త మార్పిడి వైద్యం నిమిత్తం గురువారం ఏలూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మేఘా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ డి జి ఎం కలపాల శ్రీనివాస్ రావు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తనతో పాటు రక్తదానం చేసిన 80 మంది కార్మికులు 75 యూనిట్లు రక్తం అందించారు. వారందరినీ అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తుల కొరకు మా పతంజలి సంస్థ తరపున ఇకపై విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ టి వి రమణ, హెచ్ ఆర్ జి.చంద్ర శేఖర్ రావు, రెడ్ క్రాస్ పి ఆర్ ఓ కె వి. రమణ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతులమీదుగా "సునీతా స్వగృహ ఫుడ్స్" ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఓం జెండా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "సునీతా స్వగృహ ఫుడ్స్" ను గురువారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు శివాజీ, పెద్ద వెంకటస్వామి, ప్రభాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, తారా సింగ్, వేణు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దీవెనలతో దేవాలయ నిర్మాణ పనులు బ్రహ్మాండంగా సాగాలి

### పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనుల శంకుస్థాపన



**జగద్గిరిగుట్ట ఆగస్టు 7, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 126 – జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులల్లో భాగంగా గురువారం బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోచమ్మ అమ్మవారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అమ్మ దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బండ మహేందర్, మెట్ల శ్రీను, చారి, విఠల్, నర్సింహా రెడ్డి, బ్రహ్మానంద చారి, సాజిద్, విఘ్నేష్, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న తొర్రూరు స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం

**హైదరాబాద్ :ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా తొర్రూర్ లోని రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియను ఆగస్టు 10 వ తేదీ (ఆదివారం)నాడు నిర్వహిస్తున్నట్లు రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ముందు నిర్దేశించిన ప్రకారం ఈ బహిరంగ వేలం ప్రక్రియను ఆగస్టు 6 వ తేదీన నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగింది. ఇక్కడ వంద ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి గత నెలలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. సుమారు 240 మంది కొనుగోలు దారులు ఈ వేలం ప్రక్రియలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతున్నారు. తాజాగా ఈ ప్లాట్ల వేలం ప్రక్రియను ఆగస్టు 10 వ తేదీన పెద్ద అంబర్ పేట లోని అవికాగ్రాండ్ లో నిర్వహించనున్నారు.

## యవ్వన బాలికల్లో రక్తహీనత పై అవగాహన పెరగాలి

### డాక్టర్ కేకే, క్యాన్సర్ కేర్ అండ్ సపోర్ట్ ఫౌండేషన్ వైద్యులు కరుణకుమార్



**మల్కాజ్ గిరి : ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** యవ్వన బాలికల్లో రక్తహీనత పై అవగాహన తో పాటు నివారణ, నియంత్రణ కోసం ఉచిత స్క్రీనింగ్ , అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం మల్కాజ్ గిరి లోని సెయింట్ యాన్స్ జూనియర్ కాలేజీలో డాక్టర్ కేకే, క్యాన్సర్ కేర్ అండ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బాలికలకు" రక్తహీనతను నివారించింది అనే థీమ్ తో ఉచిత స్క్రీనింగ్, అవగాహన డ్రైవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రసారం చేశారు. దీని ద్వారా ఎక్కువమందికి అవగాహన కల్పించారు. రక్తహీనత అనేది యువతుల్లో సాధారణమైన విషయం, కానీ నివారించదగిన ఆరోగ్య సమస్య అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎక్కువ అవగాహన పెరిగి తద్వారా ఎక్కువ మంది పరీక్షలు నిర్వహించి తగిన పోషణ సలహాలతో వారిని శక్తివంతంగా చేయాలని తమ ఫౌండేషన్ ద్వారా అవగాహన చేస్తున్నామని డాక్టర్ కె. కరుణకుమార్ వివరించారు.



## నిజాలు, రాస్తే పత్రికలపై .నిందలా ...?

- పత్రికలను, పాత్రికేయులనే బ్లాక్ మెయిల్ చేస్తున్న సుధా సూపర్వైజర్ టీం
- అంగన్వాడి సెంటర్లను వదిలి సూపర్వైజర్ భజన చేస్తున్న కొంతమంది అంగన్వాడీలు
- ఆగస్టు1న బదిలీ అయిన సూపర్వైజర్ సుధా ఉన్నత అధికారుల ఆదేశాలు బేకతారు
- సూపర్వైజర్ కొరకు ఆర్భాటంలో ఆంతర్యం ఏంటి...?
- ఇంత జరుగుతున్న జిల్లాలో అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటున్న స్థానికులు



**దంతాలపల్లి ఆగస్టు 7 (వార్తా ప్రభ)**మండలంలోని పెద్దముప్పారం సెక్టార్లకు సూపర్వైజర్ గా పనిచేసిన సుధా అంగన్వాడి సిబ్బందిని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసి ఆత్మహత్యలే శరణ్యం అనే పరిస్థితికి తీసుకురావడంతో పత్రికా విలేకరులకు తెలియజేయడంతో పలు పత్రికలు పలు కథనాలు రాయడం తో జిల్లా అధికారులు డి డబ్ల్యూ శిరీష ఆదేశాల మేరకు సిడిపిఓ ఎల్లమ్మ విచారణ చేపట్టడంతో పలువురు ఆమె వల్ల మానసిక క్షోభకు గురయ్యామని మాకు ఆమె వల్ల ఆత్మహత్య శరణ్యమని ఆమె ఉంటే మాకు చావులే తప్ప మరేది లేదు ఫిర్యాదు చేయడంతో, దీనిపై విచారణ చేపట్టే సమగ్ర



నివేదిక జిల్లా అధికారులకు సిడిపిఓ పంపడం జరిగింది. అనంతరం ఈనెల 1వ తేదీన అధికారులు ఆమెను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కానీ సూపర్వైజర్స్ సుధా జిల్లా అధికారుల ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ మండలంలోని ఎత్తుగడలరాజకీయాలు చేస్తూ తనకు ఏజెంట్లుగా మార్చుకున్న కొంతమంది టీచర్లను అంగన్వాడి సెంటర్లను ఆయాలకు, వదిలిపెట్టి రెండు మూడు రోజుల నుండి కొంతమంది అంగన్వాడీలు కలెక్టర్ డీ డబ్ల్యూ సిడిపిఓ ఆఫీస్ లో చుట్టూ తిప్పుతూ నన్నే ఉంచేలా చేయాలని వారితో మీటింగ్లు పెడుతూ రాజకీయం చేస్తున్నది. అంగన్వాడి సెంటర్లలో పిల్లలను ఆయాలకు వదిలేసి సూపర్వైజర్ భజన చేస్తూ ప్రెస్ మీట్ లో పాల్గొంటూ బదిలీ అయిన సూపర్వైజర్ కు వత్తాసు పలుకుతున్న అంగన్వాడి టీచర్ల పైన తక్షణమే ఉన్నత అధికారులు చర్య తీసుకోవాలని ఆయా సెంటర్లను తనిఖీ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గత కొంతకాలంగా సుధా సూపర్వైజర్ తన భజనపరులైన కొంతమంది టీచర్లకు ఇష్టానుసారంగా సెలవులు ఇచ్చి వాళ్ళని తొత్తులుగా ఉంచుకొని ఆమె ఇష్టానుసారంగా ఉద్యోగం నిర్వహించిన సూపర్వైజర్ కు వంత పాడుతున్న కొంతమంది టీచర్లు. నిజ నిజాలు రాసిన పత్రికలపైనే ఫిర్యాదులు చేయించి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారు. సుధా సూపర్వైజర్ అంగన్వాడి సిబ్బందిని కాకుండా పత్రికలను కూడా బ్లాక్ మెయిల్ చేసే స్థితికి మండలంలో ఎదిగారంటే ఆమె పరిస్థితి ఎలా ఉందో చెప్పనక్కర్లేదు. బదిలీ అయిన సూపర్వైజర్ సుధా వారం గడుస్తున్న దంతాలపల్లి మండలం లో ఉంటూ అంగన్వాడీ సిబ్బందితో అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేయడం ఏంటి అని స్థానికులు నివ్వరపోతున్నారు. అంగన్వాడి సెంటర్ ను వదిలి సూపర్వైజర్ భజన చేస్తూ తిరగడానికి కారణం ఏంటి అని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. కావున జిల్లా కలెక్టర్, డి డబ్ల్యు ఓ తక్షణమే న్యాయవిచారణ చేపట్టి అంగన్వాడి సెంటర్లను వదిలి జిల్లా ఆఫీసులో చుట్టూ తిరిగిన సూపర్వైజర్ భజనపరులైన కొంతమంది అంగన్వాడీ సిబ్బందిపై , సమగ్ర విచారణ చేపట్టి వారిపై తగుచర్య తీసుకోవాలనిస్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగష్టు 7 (వార్తాప్రభ ):**శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కొండాపూర్,భారతి నగర్ డివిజన్లో పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన పీపీఈ కిట్లను గురువారం శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే,డీసీ శశిరేఖ,ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు అందచేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న పరిస్థితుల్లో,వారి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనదే అని అన్నారు.పీపీఈ కిట్లు అందించడం ద్వారా వారి భద్రతను సమర్థంగా కాపాడగలగుతాం.ముఖ్యంగా వారి ప్రధాన భద్రత కోసం కార్మికులందరికీ పిపిఈ కిట్లు, హెల్మెట్లు,గ్లౌజ్ వంటి రక్షణ కవచాలు అందించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉ ంటారని అన్ని తెలిపారు.ఈ పీపీఈ కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్,టోపి,మాస్క్ లు,శాని టైజర్లు,కొబ్బరినూనె,సబ్బులు,షూస్,హాండ్ గ్లౌస్ లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయి అని,వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని తెలియచేసారు.విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు.ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు.పారిశుధ్య కార్మికులకు ఏ కష్టం వచ్చినా,తాము అండగా ఉంటామన్నారు.పారిశుధ్య కార్మికుడి మృతి జరిగినప్పుడు,వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించబడుతుంది.ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలో పలువురికి ఉద్యోగాలు కల్పించాం అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఓ హెచ్ శ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు, సత్యనారాయణ,రంగస్వామి మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) తిరంగా యాత్ర




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ షాపూర్నగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో జరిగిన హర్గర్ తిరంగా జిల్లా కన్వీనర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు దేశ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర, ఇతర దేశభక్తిపూరిత కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలి అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మనిర్భర్ భారత్ కు నిదర్శనం. ప్రతి పౌరుడికీ ఇది గర్వకారణమని. ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు."హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని.. పేద, ధనిక, చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని, కాలనీలో, సొసైటీలో ఒక ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగిరితే, తర్వాత అన్ని ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరడం కనిపిస్తుందని.. అంటే హర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాకం వైభవాన్ని ఇనుమడింపచేసే ఒక ప్రత్యేక పండుగ కాబట్టి. ఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుంది ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర చారి, హర్గ ర్ తిరంగా జిల్లా కన్వీనర్లు ఉడుత నవీన్, శివానంద్, శ్రీనివాస్ గౌడ్, విజయ, భవాని, మంజులవాణి లు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

## పంట కాలవలను శుభ్రం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కాలువలను మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మరియు రైతుల ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం తలుపులకు వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ధర్మ మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు కింద దాదాపుగా 3 ఎకరాలకు పైగా సాగు భూమి విస్తీర్ణం ఉందని పది రోజుల క్రితమే అలుగుపడి చెరువు నిండింది కాలువల్లోకి నీరు వదిలారు కానీ కాలువల్లో చెత్తాచెదారం అడ్డుపడి షీల్డ్ తీయక పంట పొలాల్లోకి నీరు చేరడం లేదని అన్నారు ఎక్కడ నీళ్లు అక్కడే వృధాగా పోతున్నాయని వరి నాట్లు వేసే సమయం ఆసన్నమైంది కానీ కాలువల్లో నీళ్లు మాత్రం పంట పొలాల్లోకి రాక వరి నారులు ఏతకు వచ్చి ఉన్నాయని రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు రైతులందరూ ఏకమై మండల కేంద్రంలో ఉ న్నటువంటి ఇరిగేషన్ డి ఈ ఆఫీస్ కు వస్తే ఆఫీసుకు తాళం వేసి ఉందని . ఇద్దరు అధికారులు లేకపోగా ఫోన్ చేసి మాట్లాడితే నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో కాల్వలో చెత్తాచెదార తీయకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను ఏకం చేసి రాస్తారోకో చేయడానికి కూడా సిద్ధమేనని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కాత్రాల తిరుపతిరావు, నల్లగోపు పుల్లయ్య,బచ్చలికూర శ్రీను , రైతులు దొడ్డి సత్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి, చిన్నబోయిన గంగయ్య, కొంపల్లి అయిలయ్య,వెంకన్న,తదితర రైతులు పాల్గొన్నారు.

## రానున్నది బి.అర్.ఎస్. ప్రభుత్వమే

### బి.అర్.ఎస్.నేత రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 7 (వార్తాప్రభ)**:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శేరిలింగంపల్లి యువనేత రవీందర్ గురువారం నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు,పార్టీ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలోని పరిస్థితులను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు.పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం అని,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను అని వివరించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడు జరిగిన అభివృద్ధి తప్పితే హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు.కనీసం హైదరాబాద్ జిల్లాకు మంత్రి కూడా లేడు అన్నారు.పేదల కోసం పని చేసిన పార్టీ బీ ఆర్ ఎస్ మాత్రమే అని, కమిషన్ ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారు అని ఆరోపించారు.కెసిఆర్ పై కుట్ర పూరితంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహారిస్తుంది అని మండిపడ్డారు.తెలంగాణ కోసం నిరంతరం శ్రమించన నేత కెసిఆర్ అని కొనియాడారు.రానుంది బీఆర్ఎస్ ప్రభుత్వంమే నని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకునేందుకు కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 7, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 129 – సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను గురువారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## చివరికి నష్టపోయేది ఇండియా కాదు, అమెరికా ప్రజలే..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన విలక్షణమైన, సంచలనాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచవ్యాప్తంగా పేరు పొందారు. ఇప్పుడు ఆయన తిరిగి అధికారం చేపడితే భారత ఔషధాలపై ఏకంగా 250% దిగుమతి సుంకాలు విధించవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నిర్ణయం భారత ఔషధ తయారీదారులకు తాత్కాలికంగా ఇబ్బందులు కలిగించినా దీర్ఘకాలంలో అమెరికాకే తీవ్రమైన ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ సుంకాలు విధించడం వల్ల అమెరికా ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థ, మొత్తం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై పెను ప్రభావం చూపవచ్చు.ప్రపంచంలోనే అతిపెద్ద జనరిక్ ఔషధాల ఉత్పత్తిదారుగా భారతదేశం ప్రసిద్ధి చెందింది. అమెరికాలో వినియోగమయ్యే మొత్తం జనరిక్ మందులలో దాదాపు 40% వరకు భారతదేశం నుంచే దిగుమతి అవుతున్నాయి. ఈ మందులు తక్కువ ధరకే లభిస్తాయి కాబట్టి, అమెరికాలోని మధ్యతరగతి, పేద వర్గాలకు, అలాగే వృద్ధులకు ఇవి చాలా అందుబాటులో ఉంటాయి. ఈ ఆధారపడటం కేవలం ఆర్థిక అంశాలకు మాత్రమే పరిమితం కాదు, ఇది ఒక ఆరోగ్య సంరక్షణ అవసరం.భారత ఔషధాలపై 250% సుంకాలు విధిస్తే, వాటి ధరలు అమాంతం రెండింతలు లేదా మూడింతలు పెరిగిపోతాయి. దీనివల్ల అమెరికా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. ఔషధాల ధరలు విపరీతంగా పెరగడం వల్ల పేదలు, వృద్ధులు , తక్కువ ఆదాయ వర్గాలవారు అవసరమైన మందులను కొనుగోలు చేయలేకపోవచ్చు. ఔషధాల ఖర్చులు పెరిగినప్పుడు, బీమా సంస్థలు తమ నష్టాలను భర్తీ చేసుకోవడానికి బీమా ప్రీమియంలను పెంచక తప్పదు. ఇది అందరిపై ఆర్థిక భారాన్ని మోపుతుంది. ఖరీదైన మందుల కారణంగా ఆసుపత్రులు కూడా అధిక ఖర్చులను భరించాల్సి వస్తుంది. ఇది ఆసుపత్రుల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుంది. ఈ సుంకాల కారణంగా భారత ఔషధ కంపెనీలు అమెరికా మార్కెట్ నుండి దూరమయ్యే అవకాశం ఉంది. ఫలితంగా, అమెరికాలో కీలకమైన మందుల కొరత ఏర్పడుతుంది, ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు.కోవిడ్-19 మహమ్మారి సమయంలో హైడ్రాక్సీక్లోరోక్విన్ అనే మందుపై ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఏర్పడింది. ఆ సమయంలో భారతదేశం ఈ మందుల ఎగుమతులను తాత్కాలికంగా నిలిపివేసింది. అప్పుడు అమెరికా అధ్యక్షుడుగా ఉన్న ట్రంప్ స్వయంగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేసి ఎగుమతులను తిరిగి ప్రారంభించాలని కోరారు. ఈ సంఘటన అమెరికా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ భారత ఔషధాలపై ఎంతగా ఆధారపడుతుందో స్పష్టంగా నిరూపించింది. భారత సహకారం లేకపోతే అమెరికా తీవ్ర సంక్షోభంలో చిక్కుకునేదని ఆనాటి పరిస్థితులు తెలియజేస్తున్నాయి.ట్రంప్ ఈ సుంకాలు విధించడం వెనుక అమెరికా ఔషధ పరిశ్రమను రక్షించాలనే ఆలోచన ఉండవచ్చు. కానీ, ఈ నిర్ణయం అమెరికా ఆర్థిక - ఆరోగ్య వ్యవస్థకే నష్టాన్ని కలిగిస్తుంది. చాలా అమెరికన్ ఔషధ సంస్థలు కూడా భారతీయ జనరిక్ ఔషధాల తయారీదారుల నుంచి ముడి పదార్థాలు, మధ్యస్థ ఉత్పత్తులు , చివరి ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటాయి. ఈ సుంకాల వల్ల అవి కూడా నష్టపోతాయి. భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించడం వల్ల అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో ఇది మరింత ఎక్కువ ఉంటుంది. అమెరికా వంటి ఒక అభివృద్ధి చెందిన దేశం, తక్కువ ధరల ఔషధాలపై సుంకాలు విధించడం ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారి తీస్తుంది. ఇది అమెరికా అంతర్జాతీయ ప్రతిష్టను దెబ్బతీస్తుంది.డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఈ నిర్ణయం, ఆర్థికంగా అమెరికా ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ, దానివల్ల ప్రజలు ఎదుర్కొనే అనారోగ్యం, అధిక ఖర్చులు, మందుల కొరత వంటి సమస్యలు మరింత తీవ్రమవుతాయి. ఇది ప్రపంచ ఆర్థిక రంగ చరిత్రలో ఒక తప్పుదోవ పట్టించే విధానంగా నిలిచిపోవచ్చు. ఈ సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై కొంత ప్రభావం చూపినా, అమెరికా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు ఇది ఒక పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ విధానం వల్ల చివరికి నష్టపోయేది భారత దేశం కాదు, అమెరికా ప్రజలే.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు బిజెపి రాష్ట్ర కార్యాలయములో ఘనమైన సన్మానం

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోనిభారతీయజనతాపార్టీ రాష్ట్రకార్యాలయములో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం చేనేత కార్మికుల ఆరాధ్య దైవం భావనా ఋషిస్వామి చిత్ర పటానికి పూలు సమర్పించి తదనంతరం చేనేత కార్మికులైన నిల్లా బుల్లికోటయ్య,గుడిమెట్ల శివయ్య,మాచర్ల వాసు లను బిజెపి నాయకులు శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయజనతాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామం మొదటిగా బెంగాల్లో విదేశీ వస్త్రల బహిష్కరణ స్వదేశీ వస్త్రాల వాడకంతో మొదలైందని,మాజీ పార్లమెంటు సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ ద్వారా చేనేత వస్త్రాల చరిత్ర తెలుసుకున్న ప్రధాని నరేంద్రమోదిగారు 2015 ఆగస్టు 7 వ తారీకున





మద్రాసులో చేనేత వస్త్రాల పదర్శన ఏర్పాటు చేసి ఆ రోజును జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని,అప్పటి నుండి చేనేత వస్త్రాల వాడకం గననీయంగా పెరిగిందని,దీని ద్వారా 1 లక్ష 35 కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని,తద్వారా రూపాయి విలువ కూడా పెరిగిందని,నీతి ఆయోగ్,ప్రపంచ బ్యాంకు సర్వే ప్రకారం మన దేశంలో నరేంద్ర మోదిగారు తీసుకున్న నిర్ణయాల వలన 25 కోట్లమంది పేదరికం నుండి బయట పడ్డారని,వారిలో 13.5 కోట్ల మంది చేనేత కార్మికులు వున్నారని,అలాగే ముద్ర యోజన,విశ్వకర్మ యోజన ద్వారా ఉచిత నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి,శిక్షణ సమయంలో 15 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా 1 లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నారని,అదే కాకుండా చేనేత వస్త్రాల అమ్మకం ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేవాలయాలు,వ్యాపార కూడల్లో వాహనాలు ద్వారా ప్రచారం చేస్తున్నారని,అలాగే కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జి ఎస్ టీ మినహాయింపు,రాష్ట్ర ప్రభుత్వం చేతి మగ్గాల వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కల్పిస్తూ మంచి నిర్ణయం తీసుకుందని,ప్రతి భారతీయజనతాపార్టీ కార్యకర్త చేనేత వస్త్రాల కొనుగోలును ప్రోత్సహిస్తూ ప్రచారం చెయ్యాలని ఆయన ఈ సందర్భాంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో చేనేత కార్మికుల కీలక భూమిక పోషించారని,చేనేత వస్త్రాలు వాడటం ద్వారా మనకు గౌరవం పెరగడమే కాకుండా ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని,చేనేత వస్త్రాల ద్వారా పర్యావరణ పరిరక్షనే కాకుండా మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడబడతాయని,2015 ఆగస్టు 7 వ తారీకున నరేంద్ర మోదిగారు జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించారని అప్పటి నుండి ఇది ఒక మహా ఉద్యమంలా మారి చేనేత వస్త్రాల అమ్మకం ఘననీయంగా పెరిగిందని,ఈ సందర్భంగా భారతీయజనతాపార్టీ నాయకులు కార్యకర్తలు ఈ రోజు చేనేత వస్త్రాలు కొనుగోలు చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓ బీ సీ మోర్చానాయకులు బి ఎస్ కే పట్నాయక్,వాస పల్లపు రాజు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ నాయకులు కోలపల్లి గణేష్ ,నున్న కృష్ణ,అవ్వారు బుల్లబ్బాయి,చిగురుపాటి లక్ష్మి,శ్రీదేవి మాచర్ల శ్రీనివాస్ ,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జీవితం స్ఫూర్తిదాయకం

### దక్షిణ భారత చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళులర్పించిన సామినేని ఉదయభాను, ఆకుల శ్రీనివాస్ కుమార్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 7: (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దక్షిణాది రాష్ట్రాలలో సుపరిపాలన అందించిన విజయనగర సామ్రాజ్యధీశ్వరుడుసాహితి సమరాంగణ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు జీవితం స్ఫూర్తిదాయకమని జనసేన నాయకులు సామినేని ఉదయభాను, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్ అన్నారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 516వ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని రాయల సేన పోరుమామిళ్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో



కృష్ణ తీరాన ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే స్వామినేని ఉదయభాను, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్, ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీకృష్ణదేవరాయలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను, ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సాహితి సమరాంగణ చక్రవర్తిగా దక్షిణాది రాష్ట్రాలను పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో ఆలయాలు నిర్మించారని, ఆయన పాలనలో ప్రజలు సిరిసంపదలతో తులతూగారని కొనియాడారు. మెరుగైన పాలనతో పాటు అష్టదిగ్గజాలను పోషించి కళాపోషకుడిగా పేరుగాంచారని కీర్తించారు. ప్రజల హృదయాల్లో శ్రీకృష్ణదేవరాయలకు చెక్కుచెదరని స్థానం ఉందని, ఆయన మరపురాని గొప్ప చక్రవర్తి అని వారు కొనియాడారు. రాజ్యపాలనతో పాటుగా ప్రజా సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని శ్రీకృష్ణదేవరాయలు సుపరిపాలన సాగించారని చెప్పారు. ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి ,జయంతి ,పట్టాభిషేకం మహోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో సుపరిపాలన అందించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు అమ్మిశెట్టి వాసు, చందు జనార్ధన్, తిరుపతి సురేష్ అనూష దంపతులు, రామాయణపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పార్కులను అభివృద్ధి చెయ్యండి

### కొత్త పార్కులకు ప్రణాళికలు సిద్ధం చెయ్యండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని పార్కులను అభివృద్ధి చేసి కొత్త పార్కులకు ప్రణాళికలను సిద్ధం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్, కృష్ణలంక, పటమట, పి సి ఆర్ జంక్షన్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్క్రాప్ పార్క్ ను సందర్శించి, పార్కులను అభివృద్ధి చేయాలని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయాలని, తీమ్ పార్కుల నిర్మాణం కోసం ప్రణాళికను రూపొందించాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ ని ఆదేశించారు. నగర పరిధిలోని రోడ్డు లలో గుంతలు లేకుండా చూసుకోవాలని, ప్యాచ్ వర్క్ఎప్పటికప్పుడు వేస్తూ, గుంతలు లేని నగరంగా ఉంచాలని ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరువాత పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఎల్లప్పుడూ అన్న క్యాంటీన్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, వ్యర్థ నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి. సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి, జె. శ్రీనివాస్, జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ములపాడు కో-పరేటివ్ సొసైటీ ఛైర్మెన్ గా గరికపాటి శ్రీనివాసరావు

### గరికపాటి శ్రీనివాసరావు కు ఎమ్మెల్యే అభినందనలు



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 07(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు సొసైటీ చైర్మెన్ గా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గరికపాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. సీనియర్ నాయకుడికి సొసైటీ చైర్మన్ పదవి లభించడంతో మూలపాడు పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా రైతు కావడంతో రైతుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా న్యాయం జరుగుతుందని గ్రామ రైతులు సైతం ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. గురువారం నాడు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు గరికపాటి శ్రీనివాసరావు. శ్రీనుకి అభినందనలు తెలిపి రైతులకు అండగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.తనపై నమ్మకంతో బాధ్యత అప్పజెప్పిన విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని)కు , మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు శ్రీనివాసరావు.

## బ్రతుకులోన అపజయాలు

గెలుపుకు సోపానాలు
నేర్పునోయి పాఠాలు
సరిచేయు జీవితాలు
తొందరపాటు నిర్ణయాలు
తెచ్చిపెట్టు కష్టాలు
అంతులేని నష్టాలు
ప్రగతికవి అవరోధాలు
పలకవద్దు ప్రగల్భాలు
పెట్టవద్దు ప్రలోభాలు
రెండూ అపాయకరము
ఉండాలోయ్! బహు దూరము
కష్టపడితే సత్ఫలితాలు
ఖచ్చితంగా ఉంటాయి
మహనీయుల సలహాలు
ఎదిగేందుకు మార్గాలు



బాలబంధు
డా.గద్వాల సోమన్న
9966414580



## డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో వరలక్ష్మీవ్రతం వేడుకలు

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 07(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.పూజలో పాల్గొన్న విద్యార్థినులు గణపతి పూజతో మొదలుపెట్టి లక్ష్మీ అష్టోత్రంతో ముగించారన్నారు .ఈ సందర్భంగా లక్ష్మీదేవికి పండ్లు ,పూలు, నైవేద్యం తో పాటు హారతి సమర్పించారన్నారు. కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ మస్తాన్ వలి మరియు జాఫర్ సాధికలు పాల్గొని మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా భిన్న వర్గాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొని భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతికలుగా నిలవడం శుభపరిణామం అని తెలిపారు.తమ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులతో పాటు ఉన్నతమైన భవిష్యత్తు నివ్వాలని భగవంతునిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బేగ్, రాము, కృష్ణ ,ఆలీ , మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఏ ఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ ఆర్ . గంగాధరరావు




**మచిలీపట్నం ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్ళకు, హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ గురువారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన కానిస్టేబుల్స్ కే నాగరాజు, జె ఎస్ ఆర్ ప్రసాద్. పదోన్నతి పొందిన కానిస్టేబుల్ ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన మీరు, పోలీస్ శాఖలో మరింత నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలని,పోలీస్ శాఖ యొక్క పేరు ప్రఖ్యాతలు పెంచేలా మీ ప్రవర్తన ఉండాలని తెలియజేస్తూ వారిరువురికి శుభాకాంక్షలు తెలిపారు

## దసరా ఉత్సవ ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా ఉండాలి

### దేవదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వరకు ఇంద్రకీలాద్రి పై జరిగే దసరా ఉత్సవాలుకు సంబందించిన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా ఉండి, భక్తులకు సులభంగా, వేగంగా దుర్గమ్మ దర్శనం అయ్యేలా ఉండాలని దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అన్నారు.గురు వారం సాయంత్రం ఇంద్రకీలాద్రి మహా మంటపం ఈవో కార్యాలయంలో జరిగిన సమావేశం లో కమిషనర్ మాట్లాడారు.వైదిక క్రతువులు సాంప్రదాయబద్ధంగా సరైన సమయాలకు జరుగాలని, పూజా కైంకర్యములు, పరోక్ష సేవలు నిమిత్తం తగు ప్రణాళిక ఉండాలని ఆదేశించారు.లడ్డు పోటు, అన్న ప్రసాదం నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని, భక్తుల రవాణా, క్యూలైన్లు ఏర్పాటు, త్రాగు నీరు, అన్న ప్రసాదం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని పేర్కొన్నారు.దసరా ఉత్సవాలు 11 రోజులు నిమిత్తం అన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్టు ఈవో శీనానాయక్ దేవదాయ కమిషనర్ కు వివరించారు.ఈ సమావేశంలో దసరా ఉత్సవ ప్రధాన అధికారి డి. భ్రమరాంబ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విస్తృత పర్యటన

**మడకశిర: ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మడకశిర నియోజకవర్గంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఐదు మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. గుడిబండ, బుల్ల సముద్రం, మడకశిర, హిందూపురం, రోళ్ళ, ఆగళి, అమరాపురం మండలాల్లోని దేవాలయాలు, భవనాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# ఆంధ్రప్రదేశ్ లో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వండి

## కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామిని అభ్యర్ధించిన టిడిపి ఎంపీలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌లో ఆర్సెలార్‌మిట్టల్-నిప్పాన్ స్టీల్ (ఏఎమ్ఎన్ ఎస్ ఇండియా) ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకి సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎంపీ కేశినేని శివనాథ్ సహచర టిడిపి ఎంపీలతో కలసి కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామిని అభ్యర్థించారు. పార్లమెంట్ లో గురువారం కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామి కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎమ్ డిసి) నుండి ఇనుప ఖనిజం కేటాయింపు, స్లరీ పైప్‌లైన్ క్లియరెన్స్ ఉన్నాయని వీటిని వేగవంతం చేయడంలో చొరవ చూపాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని పెంచడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి దోహద పడుతుందని వివరించారు. ఇది అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పారిశ్రామిక వృద్ధికి తోడ్పడుతుందని, యువతకు



ఉద్యోగ కల్పనతో పాటు కార్మికులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుందని, విశాఖప ట్నం%-%చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు ప్రధాన కేంద్రంగా మారటంతో పాటు ఆంధ్రప్రదేశ్ తయారీ రంగానికి బాటలు వరుస్తుందని మంత్రికి విన్నవించారు. కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామి టిడిపి ఎంపీ అభ్యర్ధనపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఎం.శ్రీభరత్, దగ్గుమళ్ల ప్రసాదరావు, బీకే పార్థసారథి, రాజ్య సభ ఎంపీలు సానా సతీష్, బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

## మహిళలను చైతన్య పరిచే సేవా కార్యక్రమాలు చేపట్టాలి.



**మచిలీపట్నం ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** మహిళలను ప్రత్యేకించి యువతులకు సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన పెంపొందించేందుకు మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మహిళల కమిటీని ఏర్పాటు చేసినట్టు మచిలీపట్నం మానవతా సేవా సంస్థ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్టార్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా మచిలీపట్నం మహిళా విభాగం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కరెడ్ల సుశీల కన్వీనర్ గా 12 మంది మహిళలతో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం మానవతా ఓదార్పు సహకార కమిటీని లంకిశెట్టి బాలాజీ కన్వీనర్ గా మరో కమిటీని ఏర్పాటు చేశారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ విద్యానిధి కమిటీ కన్వీనర్ గా ఎన్నికైన పి శ్రీరాంను సంస్థ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాం మాట్లాడుతూ, పేద విద్యార్థులను ఆదుకునే లక్ష్యంతో జిల్లా స్థాయిలో ఈ కమిటీని ఏర్పాటు చేసారన్నారు. ఓదార్పు సహకార కమిటీ ఆధ్వర్యంలో పేద,అనాథ శవాల అంత్యక్రియల్లో సేవలందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, కమిటీ సభ్యులువి సుందర రాం, పివి ఫణికుమార్,అయ్యప్ప స్వామి,ఆదిత్య,డా మల్లికార్జునుడు, మద్దాల చింతయ్య, అజ్మతున్నీసా,కె రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ పేషెంట్ కు ఆర్థిక చేయూత అందించిన కె.వి.ఆర్




**విస్సన్నపేట ఆగస్టు 7 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలోని కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ అధినేత కే వెంకటేశ్వరరావు క్యాన్సర్ పేషెంట్ షేక్ సంసుద్దీన్ నకు ఆర్థిక చేయూత అందించారు. నాడు కెవిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా వందలాది మంది విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి ఉమ్మడి కృష్ణ ఎన్టీఆర్ జిల్లాలలో సచివాలయాల పోస్టులలో అత్యధిక పోస్టులు సాధించిన ఘనత తమదేనన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాలను ప్రారంభించి చదువుతోపాటు పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించేందుకు కింగ్డమ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్, జాబ్ ట్రైనింగు, లైఫ్ స్కిల్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద కుటుంబాలకు ఇది ఉన్నత స్థితిలో ఎదిగేందుకు వైకుంఠపాళీ లో నిచ్చిన వంటిదని ఆయన వివరించారు.

## ఎంఈవో - 2 మాలినికి ఏపీటీఎఫ్ సత్కారం



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7 (వార్తా ప్రభ ప్రతినిధి): ఇబ్రహీంపట్నం ఎంఈవో - 2 గా టి.వి.మాలిని నియమితులయ్యారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఏపీటీఎఫ్ నాయకులు గురువారం ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొటికలపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా మాలిని అంకితభావంతో పనిచేశారని చెప్పారు. ఎంఈవో - 2 గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వల్లెపు నరేంద్ర, వెంకటేశ్వరరావు మనోజ్, శ్రీనివాసరావు, మునీర్, సారథి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ బాలాజీ విద్యాలయము వ్యవస్థాపకురాలు పాలకమండలి అధ్యక్షురాలులి, శ్రీవాణి పత్రిక సంపాదకురాలు శ్రీ బాలాజీ విద్యాలయము వ్యవస్థాపకురాలు దివంగత కొమరగిరి జయప్రద సంస్మరణ సభ కార్యక్రమం **వార్త ప్రభ, మచిలీపట్నం**

## అగ్నికుల క్షత్రియుల చరిత్రను ప్రజలకు తెలియజేసిన మహోన్నతుడు పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ

### రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు శ్రీనివాస్ రావు.



**కలిదిండి ఆగస్టు 7 (వార్తా ప్రభ)** అగ్నికుల క్షత్రియుల చరిత్రను వెలికి తీసి ప్రజలకు తెలియజేసిన మహోన్నత వ్యక్తి పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,తాడినాడ పంచాయతీ సున్నంపూడి గ్రామంలో పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ 156 జయంతి సందర్భంగా అగ్నికుల క్షత్రియ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, వృత్యరీత్యా ఆయుర్వేద వైద్యుడు అయిన పొన్న మండ లక్ష్మణ స్వామి వర్మ దేశంలో నలుమూలలా తిరిగి చరిత్రను శోధించి వందల సంవత్సరాలు దక్షిణ భారతదేశా న్ని పరిపాలించిన అగ్నికుల క్షత్రియులని మద్రాస్ బ్రిటీష్ గవర్నమెంట్ వారికి ఆధారాలు చూపించి తెలుగు ప్రాంతాలలో అగ్నికుల క్షత్రియులని తమిళ ప్రాంతాలలో వన్ని కుల క్షత్రియులని పిలవాలని 1929 వ సంవత్సరంలో బ్రిటిష్ వారి చేత ఉమ్మడి మద్రాసు శాసనసభ తీర్మానాన్ని ప్రతిపాదించి జీవో నెంబర్ 271/1929 ద్వారా, అగ్నికుల క్షత్రియులకు ఒక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ నాయకులు వాటాల దశరథ రామ్,కొల్లాటి మార్రాజు,చిప్పల నరసింహస్వామి, సంగాని బాబురావు, పొన్నమండ వెంకట చలపతిరావు, పొన్నమండ బుల్లియ, కొల్లాటి వెంకటేశ్వరరావు, రామాడి రాజు, కొల్లాటి సత్యనారాయణ, పొన్నాల లక్ష్మణరావు, వాతాడి రాంబాబు, కొల్లాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పసుపు, అరటి పంటల సాగు పై శిక్షణ.




**చల్లపల్లి: అవనిగడ్డ: ఆగష్టు 7 (వార్తాప్రభ ప్రతినిధి)** మండల పరిధిలోని నడకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉద్యాన శాఖ, కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో రైతులకు పసుపు , అరటి సాగు సమగ్ర యాజమాన్య పద్ధతులుపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు లోని ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం (లామ్ ఫారం) నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ తనూజ ప్రియా , డాక్టర్ నాగలక్ష్మి ,, డాక్టర్ క్రాంతి రేఖ , జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి జె. జ్యోతి హాజరయ్యారు. ముందుగా డా. తనూజ ప్రియా పసుపు సాగుపై కీలక అంశాలను వివరించారు. మంచి దిగుబడి కోసం మెరుగైన విత్తన రకాలను ఎంచుకోవాలనీ, నాటే ముందు విత్తన శుద్ధి చేయడం ద్వారా ఆకుమచ్చ తెగులు మరియు దుంప కుళ్లను నివారించవచ్చని సూచించారు. అదేవిధంగా నీటి మరియు ఎరువుల నిర్వహణపై రైతులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. మరో శాస్త్రవేత్త డా. నాగలక్ష్మి కంద మరియు అరటి పంటల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న పలు పథకాలను వివరించారు. అలాగే, పసుపు పంటకు బీమా ప్రీమియం చెల్లింపు గడువు ఈ నెల 14వ తేది వరకు మాత్రమే ఉన్నందున, రైతులందరూ ముందుగానే ప్రీమియం చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి జై కీర్తి , పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ సాంస్కృకోద్యమ చరిత్రలో చేనేతకు అద్వితీయమైన చరిత్ర వుంది

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశ సంస్కృతోద్యమ చరిత్రలో చేనేత కు అద్వితీయ స్తానం వుందని పలువురు వక్తలు అన్నారు. పురాణేతిహాసాల్లో చేనేత ప్రస్తావన వుందని, జాతికి బట్ట కట్టడం నేర్పిన కళాకారులు చేనేతలని అన్నారు వక్తలు. లబ్బీపేట పద్మశాలీయ సేవా సంఘం పద్మశాలీయ కళ్యాణమండపంలో గురువారం మధ్యాహ్నం అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం



ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 'చేనేత కళా వెలుగులు' అంశంపై కవి సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో తుమ్మ జనార్ధన్, అనిల్కుమార్ దార్వేముల, శ్రీమతి తుమ్మల స్నిగ్ధమాధవి, మురుగుడు శ్రీహరి, గోలి మధు, యేమినేని వెంకటరమణ, పాటిబండ్ల కవిత, వీరస్వామి గౌడ్, గద్దం విజయారావు, కవి దాసు చేనేత ప్రాధాన్యతను, కళా నైపుణ్యాన్ని తెలియజేస్తూ తమ కవితల్ని చదివారు. గాయకుడు అల్లక తాతారావు చేనేత జీవనచిత్రాన్ని తెలియజేసే పాటలు పాడి వినిపించారు. కవితాగానం చేసిన కవులందరినీ ఆత్మీయంగా సత్కరించారు నిర్వాహకులు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, కార్యదర్శి సూరేపల్లి రవికుమార్, కొలను కృష్ణ, నీలి కనకదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ కవి సమ్మేళనం నిర్వహించారు.




## శ్రీదేవి కరుమారి అమ్మన్ పీఠం లో గురువారం శ్రీ మహా వారాహి అమ్మవారి 12 అడుగుల విగ్రహం ప్రతిష్ఠ అంగ రంగ వైభవం గా జరిగినది

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వీ ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జ్ పక్కన ఉన్న శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో పలు దేవుళ్ల విగ్రహాలు ప్రతిష్ఠ జరుగుతున్న విషయం తెల్సిందే. ఈ వేడుకల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వస్తి వాచనం,యాగశాల, దేవాలయ ప్రదక్షిణ, గోపూజా, గణపతి పూజ, పంచగవ్య ప్రాశనం ,రక్షా బంధన దీక్షా ధార, వాస్తు పర్యగ్ని కరణ, యోగిని క్షేత్ర పాలక, నవగ్రహ సర్వతో భద్ర మండల ఆవాహన తదితర పూజలు నిర్వహించారు. అలాగే కుండ సంస్కారం,అగ్ని ప్రతిష్టాపన, మండప పూజలు నిర్వహించారు. వందలాది మంది



భక్తులు ఈ సందర్భంగా అమ్మవారి ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విగ్రహాల ప్రతిష్ఠి శుక్రవారం శనివారం కూడా అత్యంత వైభవంగా జరిగానున్నాయి.

## హాకీ క్రీడాకారుల ఎంపిక



**పెడన ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు హాకీ కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో హాకీ క్రీడాకారుల ఎంపిక గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. గూడూరు జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి విజయ కుమారి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్ రామకృష్ణ కృష్ణాజిల్లా జనరల్ సెక్రెటరీ శ్రవణం హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ యోగానంద ట్రెజరర్ పీఎస్ విటల్ గూడూరు ఆర్ఆర్ క్లబ్ సెక్రెటరీ పెనుగొండ శ్రీనివాస్ గూడూరు హై స్కూల్ పిడి ఎం అరుణ, పి ఈ టి రాజేష్ లు కృష్ణాజిల్లా పురుషులు స్త్రీల హాకీ జట్టుల క్రీడాకారులను ఎంపిక చేశారు. మహిళా హాకీజట్టుకి: జే వనజశ్రీ ( కెప్టెన్ ) ఏం యజ్ఞశ్రీ ( గోల్ కీపర్ ) ఎల్ రమాల్య పి లిల్లీ గ్రేస్ పి సాహిత్య ఆర్ లాలిత్య కె ఇంద్రజ పి సంజన కె చరిష్మా ఎం చేతన శ్రీ, వి రమ్య సిహెచ్ నాగజ్యోతి పి. యశ్విత ఎం కావ్య శ్రీ కె లైలా ఏ ఝాన్సీరాణి సిహెచ్ కీర్తన ఏ నాగ సంజనలు ఎంపికవ్వగా స్టాండ్ గర్ల్స్ టీ కావ్య టి కుసుమ భవాని వి మోహనాంజలి. పురుషుల జట్టుకుఎం భాస్కర్ రావు( కెప్టెన్ ) వి పవన్ కుమార్( గోల్ కీపర్ )ఎస్. కె ఆర్యన్ వి మనోజ్ జి లోకి వీరబాబు టి తరుణ్ కుమార్ బి శివ సతీష్ బాబు ఎస్ భరత్ కుమార్ ఎస్. చరణ్ సిహెచ్ వెంకట సాయి ఎస్ జస్వంత్ కుమార్ పవన్ కళ్యాణ్ టి ఇషాక్ వనసాయి ఏ. రవితేజ ఎస్.కె భాష అబ్దుల్ కరీంలు శ్రీనివాస్ఎంపికయ్యారు. స్టాండ్ బాయ్స్ ఎం ఎఫ్ తన్వీర్, కే పవన్ తేజ జి మహిధర్

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న టూరిజం చైర్మన్ బాలాజీ దంపతులు

**అంతర్వేది, ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** : సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా.నూకసాని బాలాజీ కుటుంబ సమేతముగా దర్శించుకొన్నారు. చైర్మన్ దంపతులకు ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి



, శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశిర్వచనం మరియు ప్రసాదం అందించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఎం.కె. టి. ఎన్. వి. ప్రసాద్ తెలిపారు

# చేనేత స్వావలంబనకు ప్రతీక

## భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనూ ఇది అహింసా పోరాట ఆయుధంగా ఉంది – శ్రీ శివరాజ్ సింగ్

## "చేనేత పరిశ్రమ కేవలం వస్త్రం గురించి మాత్రమే కాదు, సంపూర్ణ స్వేచ్ఛ గురించి కూడా": డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్





**న్యూఢిల్లీ,** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం %a% రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, న్యూఢిల్లీలోని కృషి భవన్ నుండి లక్షలాది స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) మహిళా సభ్యులతో వర్చువల్‌గా సంభాషించారు. కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి శ్రీ శైలేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళల శక్తి మరియు సృజనాత్మకతను మూర్తీభవిస్తారని, భారతదేశ అహింసా స్వాతంత్ర్య ఉద్యమంలో ఒకప్పుడు సాధనంగా పనిచేసిన చేనేత వస్త్రాల స్వావలంబనకు ప్రతీక అని కేంద్ర మంత్రి చౌహాన్ పేర్కొన్నారు. గ్రామీణ కళాకారుల "అద్భుతమైన కళాఖ్యత"ను ఆయన ప్రశంసించారు, ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగానూ గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్ర కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక బృందం (ఎస్ హెచ్ జి) మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు మరియు ఆర్థిక సాధికారతను పెంపొందించడంలో సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో భారతదేశ చేనేత రంగం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చేనేత పరిశ్రమ కేవలం వస్త్రానికి సంబంధించినది మాత్రమే కాదని, అది సమగ్ర స్వేచ్ఛకు సైతం సంబంధించినదని – ఆర్థిక స్వేచ్ఛ, సృష్టించే స్వేచ్ఛ మరియు మన కుటుంబాలన్నింటికీ మెరుగైన భవిష్యత్తును నిర్మించే స్వేచ్ఛ అని శ్రీ పెమ్మసాని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ 43 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని, ఈ శ్రామిక శక్తిలో దాదాపు 70 మంది మహిళలు ఉన్నారని ఆయన ఈ సందర్భంగా హైలైట్ చేశారు. సాంప్రదాయ నేతను విజయవంతమైన గృహ ఆధారిత సంస్థలుగా మార్చడంలో స్వయం సహాయక సంఘాల మహిళల పాత్రను ఆయన ప్రశంసించారు.స్థిరమైన మరియు చేతితో తయారు చేసిన ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్‌ను మంత్రి ప్రస్తావించారు, 2024–25లో భారతదేశ చేనేత ఎగుమతులు ?3,486 కోట్లకు చేరుకున్నాయని పేర్కొన్నారు. యూఎస్ఏ, యూకే, యూఏఈ , జర్మనీ మరియు ఫ్రాన్స్ వంటి దేశాలు అగ్ర కొనుగోలుదారులలో ఉన్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ఆయన ప్రస్తావించారు. శిక్షణ, ముడి పదార్థాల లభ్యత, డిజైన్ ల్యాబ్‌లు, ఎక్స్‌పోలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఇందులో ఉన్నాయన్నారు.ముగింపులో, ప్రతి నేత సోదరి ఒక వ్యాపార యజమానిలా ఆలోచించి, వారి నైపుణ్యం, సృజనాత్మకత మరియు వ్యవస్థాపకత ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దార్శనికతకు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీసీ అగ్ర, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి అమానుషం

## అఖిల భారత యాదవ మహా సంఘం తీవ్ర ఆగ్రహం.



**విజయవాడ , ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** అఖిల భారత యాదవ మహా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రాచకొండ రమేష్ యాదవ్ మీద పులువెందులలో జరిగిన దాడులు మరియు యాదవుల మీద, బీసీల మీద జరిగే దాడులు మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఖండించడం జరిగింది. ఈ దాడులకు పాల్పడిన వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అధికార పార్టీ భవిష్యత్తులో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గోరిపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీర్ల వెంకట సత్యనారాయణ, వింజరంపాడు సర్పంచ్ బొడ్డు రాధాకృష్ణ, నాయకులు కొమ్మ వెంకటేశ్వరరావు,బొడ్డు వెంకటస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వయంగా పాఠశాల గేటు మరమ్మత్తులు చేసిన వార్డు మెంబర్ అజాద్.....



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 7( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లోని సింగవరం వెళ్ళు రోడ్డు లో వున్న స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గేటు మరమ్మతులను స్వయంగా 1 వ వార్డు [redacted]

# ప్రైవేట్ రియల్ వెంచర్ కోసం..... రాత్రికి రాత్రే బస్సు షెటర్ కూల్చివేత

■ పట్టించుకోని పోలీసులు... అడ్డుకొని అధికారులు ■ బస్ షెల్టర్ కూల్చివేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, లిలిఅధికారులపై కేసులు నమోదు చేయాలి ■ కూల్చివేతకు ఉపయోగించిన భారీ యంత్రాలు సీజ్







**చంద్రగిరి:ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రయాణికులు, బాటసారులు, వాహన చోదకులు సేద తీర్చుకునేందుకు ఆర్ అండ్ బి సంబంధించిన స్థలంలో ప్రభుత్వం, దాతలు ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్ రియల్ ఎస్టేట్ వెంచర్ కు అడ్డంగా ఉందని రాత్రికి రాత్రే భారీ యంత్రాలతో కూల్చి వేసిన సంఘటన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో చోటుచేసుకుంది. చంద్రగిరి – తిరుపతి ప్రధాన రహదారిలో తొండవాడ మలుపు వద్ద గ్రామానికి చెందిన దాత ఇందుమౌలి రెడ్డి తన కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ ను నిర్మించారు. ఆ బస్సు షెల్టర్ పక్కనే ఉన్న రియల్ వెంచర్కు అడ్డంగా ఉందని, ఆ బస్సు షెల్టర్ ను తొలగించి ఆ స్థలం ద్వారా ఆ వెంచర్ కు రోడ్డు ఏర్పాటు చేస్తే ప్లాట్లు ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మరి కొంతమంది ఈ ఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. బస్ షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కూల్చివేతకు ఉపయోగించిన హిటాచిని, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆదాయం కోసం బస్సు షెల్టర్ను అక్రమంగా కూల్చివేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తిరుపతి చంద్రగిరి రోడ్డు నుండి జాతీయ రహదారికి కలిపేందుకు రోడ్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆ లింకు రోడ్డు మీద ఏర్పాటు చేస్తే వెంచర్లో స్థలం పోతుందనే ఉద్దేశంతో గత వైసిపి ప్రభుత్వం లో ఆ ప్రణాళికలను కూడా రాజకీయ ఒత్తిళ్లతో వైసిపి నాయకులు ప్రణాళికను తుంగలో తొక్కేశారు. పోలీస్ స్టేషన్కు దగ్గరలో ఇంత దౌర్జన్య,ఘోర సంఘటన జరుగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు, ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కూల్చివేత పూర్తయిన తర్వాత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నట్లు నాటకాలు ఆడారని గ్రామస్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కూడా వైసీపీ నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతుంటే ఇక్కడ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి చిత్తశుద్ధి ఉంటే బస్సు షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కొలిచివేతకు పాల్పడిన వైసిపి నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి, ఈ సంఘటనలో భాగస్వాములైన అధికారులపై చర్యలు తీసుకునేలా వ్యవహరించి, బస్సు షెల్టర్ను పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా తమ అనుమతి లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా, రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఏవి స్విచ్ ఆఫ్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపి నిలుపుదల చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు ఆర్ అండ్ బి స్థలంలోని బస్ షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కూల్చివేసిన పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తుతున్నట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ తొండవాడ గ్రామంలో బస్ షెల్టర్ కూల్చివేత పై ఉద్రృత వాతావరణం నెలకొంది.



# ముగిసిన తల్లిపాల వారోత్సవాలు..

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 7( వార్త ప్రభ )** సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో గురువారం పెనుగంచిప్రోలు మండల కార్యాలయం లో తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తల్లిపాలు విశిష్టత విశిష్టతను గురించి గర్భవతులకు బాలింతలకు తెలియజేయడం జరిగింది. మండల ఎంపీపీ మార్కపుడి గాంధీ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు అరగంట లోపు తల్లిపాలు ఇవ్వాలని,తల్లిపాలు తాగిన బిడ్డ లోకాన్ని చేయిస్తారని తెలియజేశారు , వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆహ్లాదంగా పెరగాలని తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని తెలియజేశారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఎన్ మాట్లాడుతూ గర్భిణీ నమోదైన దగ్గర నుంచి తల్లిపాల విశిష్టతను గురించి ప్రతి గర్భవతి అవగాహనతో ఉండాలని తెలియజేశారు, అదే విధంగా తల్లిపాలు ప్రాముఖ్యతను తెలియజేస్తూ మానవహారం మరియు గ్రామం లో ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎం.డి.ఓ సిద్ధారెడ్డి , ఎంపీటీసీ కాకాని స్రవంతి గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఉషారాణి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు వరం

## అవగాహన ర్యాలీ

## మల్లికార్జున కాలనీలో నిర్వహణ



**రాజాం, ఆగస్టు 7:( వార్త ప్రభ )**ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా రాజాం మండలంలోని లచ్చయ్యపేట సచివాలయం పరిధిలోని మల్లికార్జున కాలనీలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఎంతో ముఖ్యమైనవని రాజాం సెక్టార్ సూపర్వైజర్ ప్రసన్న పేర్కొన్నారు. తల్లిపాల తాగిన శిశువులు వ్యాధినిరోధక శక్తి గలవారిగా ఎదుగుతారని వివరించారు.ర్యాలీలో అంగన్వాడి కార్యకర్తలు విజయ్ కుమారి, ఎం. శ్రీదేవి, రమాదేవి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిశువుల మాతృపాలు వినియోగంపై పోస్టర్లు ప్రదర్శిస్తూ, ప్రజల్లో చైతన్యం కల్పించారు.

# ఓటమి భయంతోనే పులివెందులలో టీడీపీ అరాచకం

■ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం.■ తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు.■ రోజురోజుకీ పతనమవుతున్న చంద్రబాబు గ్రాఫ్..■ అందుకే పులివెందులలో ఖాకీ యూనిఫాం సాయంతో అరాచకం..■ చంద్రబాబు డైరెక్షన్ లో వైయస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు..■ గీత దాటిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..■ అంబటి రాంబాబు హెచ్చరిక

**తాడేపల్లి: ఆగస్టు 7 , (వార్తాప్రభ ప్రతినిధి)** వైయస్ఆర్ కడప జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ అరాచకంకు పాల్పడుతోందని మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 14 నెలల పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పతనం కనిపిస్తోందని అన్నారు. ప్రజల విశ్వాసానికి దూరం అవ్వడం వల్లే పోలీసుల సాయంతో ఉప ఎన్నికల్లో గెలిచి పరువు కాపాడుకునేందుకు చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూండాలను ఉసిగొల్పడం, పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి వైయస్ఆర్సీపీని నిలువరించాలని కలలు కంటున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు మోచేతి నీళ్ల తాగుతూ లోకేష్ చెప్పినట్లు చేస్తూ వైయస్సార్సీపీ నేతలపై కేసులు బనాయిస్తున్న ఐపీఎస్ అధికారులతో సహా ఎవరూ చట్టానికి అతీతులు కారన్న విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**విశాఖలో గెలుపే ప్రజాభీష్టానికి ప్రతీక:**విశాఖపట్నం గ్రేటర్ మున్సిపాల్టీ స్టాంటింగ్ కమిటీ ఎన్నికల్లో గరిష్టంగా 50 ఓట్లతో వైయస్సార్సీపీ ఒక స్థానాన్ని గెల్చుకుంది. గతంలో వైయస్సార్సీపీకి వైజాగ్ కార్పొరేషన్ లో 59 మంది సభ్యులుంటే కూటమి ప్రభుత్వం వారిలో 27 మందిని కొనుగోలు చేయగా.. వైయస్సార్సీపీ బలం 32 కు చేరింది. అయినా కూడా స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో మా అభ్యర్థి గెలిచారు. చంద్రబాబును నమ్మి వెళితే ఆయన దగ్గర ఏం లేదని తెలుసుకుని తిరిగి వైయస్సార్సీపీని గెలిపించాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారని చెప్పడానికి ఈ గెలుపు ఓ సంకేతం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక జరుగుతుంది. ఏ ఎన్నిక జరిగినా ఏదో ఒక అక్రమాలు చేసి... ఎలాగైనా గెలచి తన గ్రాఫ్ పడిపోవడం లేదు, తన పతనం ప్రారంభమవ్వలేదు అని నిరూపించుకోవాలన్న తాపత్రయంలో చంద్రబాబు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పులివెందులలో ఇప్పుడు ఎన్నిక జరుగుతున్న జడ్పీటీసీ స్థానం వైయస్సార్సీపీదే. దురదృష్టవశాత్తూ ప్రమాదంలో ఆ జెడ్పీటీసీ మరణిస్తే ఇప్పుడు ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఇంకా 12 నెలలే మిగిలి ఉన్నా... ఈ ఎన్నికల్లో డబ్బు ఖర్చుపెట్టో, అధికార దుర్వినియోగానికి పాల్పడో లేదంటే చివరికి బెదిరించైనా గెలవాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు పోలీస్ యంత్రాంగం సహకారంతో పూర్తిగా దిగజారి ప్రవర్తిస్తున్నారు.

**టీడీపీని గెలిపించే బాధ్యత పోలీసులు తీసుకున్నారా..?**వైయస్ జగన్ నియోజకవర్గంలో మేం జెడ్పీటీసీని కైవసం చేసుకున్నామని చెప్పుకోవడానికి చంద్రబాబు అత్యంత నీచానికి దిగజారుతున్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మా పార్టీ నాయకులు వేల్పులు రాముపై దాడి చేసి హత్యచేయడానికి ప్రయత్నించారు. కారు మీద పెట్రోల్ పోసి తగులబెట్టి భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేశారు. పోలీసులు పూర్తిగా చేతులెత్తేసి.. వైయస్సార్సీపీ నేతల మీద జరిగిన దాడిని సినిమా చూసినట్లు చూస్తున్నారు. పూర్తిగా తెలుగుదేశం పార్టీ రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. దాడి జరిగిన తర్వాత గాయపడిన వాళ్ల మీద కేసులు పెట్టారు. టీడీపీ గూండాల దాడిలో గాయపడి చావుబ్రతుల్లో ఉన్న వేల్పుల రాము మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మరీ విడ్డూరంగా మాట్లాడుతున్నారు. మా నాయకులు పక్క గ్రామానికి వెళ్లి ప్రచారం చేస్తుంటే అక్కడ మా నేతల మీద దాడి చేశారు. దీనిపై కోయ ప్రవీణ్ మాట్లాడుతూ పక్క గ్రామంలో పత్తేపారం ఏంటని అడుగుతున్నారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షించాల్సిన డీఐజీ ఈ రకంగా ఎలా మాట్లాడుతారు. మేం ఉండబట్టే తలలు పగిలాయి, లేదంటే తలలు తెగిపడేవి అని బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. అంటే తలలు పగిలే వరకు




వారిని అనుమతించి.. తలకాయలు తెగిపడకుండా జాగ్రత్త వహించారా డీఐజీ గారు ? ఒక ఐపీఎస్ అధికారి ఈ రకంగా మాట్లాడుతారా ? ఈ పరిణామాలన్నీ చూస్తుంటే పులివెందులలో వైస్సార్సీపీని ఓడించి తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి పోలీసులు బాధ్యత తీసుకున్నట్టు కనిపించడం లేదా ?మీరు ఖాకీ బట్టలు వేసుకున్నది చంద్రబాబు కాళ్ల పూజ చేయడానికి కాదు కోయ ప్రవీణ్ గారు, లా అండ్ ఆర్డర్ కాపాడ్డానికి మీకు ఖాకీ బట్టలు ఉన్నాయన్న విషయం గుర్తుంచుకొండి. ఎమ్మెల్సీ రమేష్, వేల్పుల రాము మీద దాడి జరిగితే సెక్షన్ 307 ప్రకారం కేసు నమోదు చేశారు.. మరి ఎందుకు దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయడం లేదు? 12న పోలింగ్ అయ్యేంత వరకు విచ్చలవిడిగా తిరిగనిచ్చి.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వైయస్సార్సీపీని ఓడించాలని కుట్ర చేస్తున్నారు. కేవలం టీడీపీ వాళ్లు మాత్రమే ఓట్లు వేసుకోవాలన్న అజెండా కోసం చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తోంది. అది అప్రజాస్వామికమైన విధానం. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం సరైన పద్దతుల్లో వ్యవహరించి జడ్పీటీసీ ఎన్నిక సక్రమంగా జరిగేలా చూడాల్లిన బాధ్యత ఎన్నికల కమిషన్ కు, పోలీస్ యంత్రాంగానికి ఉంది. డీఐజీ కోయ ప్రవీణ్ పత్తి, మిర్చి వ్యాపారాల గురించి మాట్లాడకుండా లా అండ్ ఆర్డర్ కాపాడ్డంపై దృష్టి పెట్టాలని హెచ్చరిస్తున్నాం. మీరు అదుపుతప్పి ప్రవర్తిస్తే సమాజం సహించదన్న విషయం గుర్తుపెట్టుకొండి. వైయస్సార్సీపీ నేతల మీద జరుగుతున్న దాడులను నివారించాల్సిన బాధ్యత కూడా ఎన్నికల కమిషన్ పై ఉంది.చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే.. సింగడు అద్దంకి వెళ్లాడన్న తరహాలో ఇప్పుడు సింగడు సింగపూర్ వెళ్లాడన్న తరహాలో ఉంది. కుమార సమేతంగా చంద్రబాబు అక్కడ పెట్టుబడులు పెట్టడానికో, వ్యవహారాలు చక్కబెట్టడానికో ఐదు రోజుల పాటు సింగపూర్ లో పర్యటించారు. ఈ పర్యటనలో ఏం సాధించారు? లక్షల కోట్లు కాజేయాలన్న దురుద్దేశ్యంతో సింగపూరు పర్యటనకు వెళ్లిన నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లు అక్కడ గిట్టుబాటు కాకపోవడంతో ద్వారా తిరిగి వచ్చిన తర్వాత శోకతప్త హృదయంతో ఉన్నారు. తిరిగి వైయస్సార్సీపీ మీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను. సింగపూర్ ప్రభుత్వానికి అమరావతికి సంబంధం లేదు. మన రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు కంపెనీల తరహాలోనే సింగపూర్ లో ఉన్న కొన్ని ప్రయివేటు కంపెనీలు గతంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి వస్తే.. మీరు సింగపూర్ ప్రభుత్వమే వచ్చిందని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేశారు. సింగపూర్ పార్లమెంట్ సభ్యుడు లియోన్ ఫెలీలా అక్కడ పార్లమెంటులో మంత్రి ఈశ్వర్ ను.. సింగపూర్ ప్రభుత్వం, ఏపీలో పెట్టుబడులు పెడుతుందా? అని ప్రశ్నించగా, సింగపూర్ పార్లమెంటు సాక్షిగా అలాంటి పెట్టుబడులు పెట్టబడులు పెట్టడం లేదని, సింగపూర్ ప్రభుత్వానికి, ఏపీ ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. కొన్ని సింగపూర్ ప్రయివేటు కంపెనీలు మాత్రమే ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయని... అవి ప్రాథమిక దశలోనే ఉన్నాయని పార్లమెంటులో బదులిచ్చారు. దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వానికి సంబంధం లేదని తేలిపోయింది. అయినా చంద్రబాబు సింగపూర్ ప్రభుత్వమే ఇక్కడికి వస్తుందని అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. జరిగినదంతా డొల్ల అని, ఇక్కడ లంచాలు తీసుకోవడానికే ఆ కంపెనీలు వస్తున్నాయని తెలిసి సింగపూర్ ప్రభుత్వం మాకేం సంబంధం లేదని స్పష్టం చేసింది. దీంతో చేతులు దులుపుకుంటూ వచ్చిన చంద్రబాబు, ఆయన కుమారుడు వైయస్సార్సీపీపై పడి ఏడుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున 58 సార్లు సింగపూర్ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు ఏనాడైనా ఒక్క రూపాయి పెట్టుబడి తెచ్చారా? ఉంటే సమాధానం చెప్పాలి? రాజధాని ఏరియాలో 1691 ఎకరాలను సీడ్ క్యాపిటల్ కోసం కేటాయిస్తే.. అందులో 58 శాతం సింగపూర్ ప్రయివేటు కంపెనీలకు, మనకు 42 శాతం కేటాయించారు.

# కుప్పం తర్వాత గుడివాడకే స్పెషల్ గ్రాంట్ నిధులు -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● స్పెషల్ గ్రాంట్ నిధులు రూ.4 కోట్లతో చేయనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..





**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** అభివృద్ధి పథంలో గుడివాడ మరింత ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. కుప్పం తర్వాత గుడివాడకే స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు అయన ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో రూ.4 కోట్ల స్పెషల్ గ్రాంట్ నిధులతో నిర్మించనున్న రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము గురువారం ఉదయం ప్రారంభించారు. మొదటి ప్యాకేజీ అభివృద్ధి పనుల్లో భాగంగా 2వ వార్డు టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను.. మూడో వార్డులోని రాజేంద్రనగర్ నాలుగవ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ నాలుగో లైన్ ఎండ్ టూ ఎండ్ వరకు నిర్మాణాలు జరిగేలా భాగస్వామ్యం అవుతామని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు.. ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురావడంతో ఆయన స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. కూటమిపాలనలో కుప్పం టౌన్ తర్వాత గుడివాడకు మాత్రమే 10 కోట్ల స్పెషల్ నిధులు సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో ధనియాల పేట, న్యూ ఇందిరా నగర్, వాంబే కాలనీలలో ఆరు కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మిగిలిన నాలుగు కోట్లను ప్యాకేజీలుగా విభజించి పలు ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. పి.4 స్ఫూర్తితో రాజేంద్రనగర్ నాలుగో లైన్ మోడల్ రోడ్డుగా అభివృద్ధి చెందేందుకు ముందుకు వచ్చిన స్థానికులను ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి బాబు, లింగం ప్రసాద్, గొర్జి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు.. 2వ వార్డు టీడీపీ నాయకులు ఇంచార్జి పొట్లూరి కృష్ణరావు, లోయ వాసు, వంశీ, మాదల సురేష్, పొట్లూరి ఉదయ్, చంద్రబోస్, లక్ష్మణ్ రావు, మెరుగుమల స్వామి, వీరమాచినేని శైలజ, ప్రభాకరరావు, మూర్తి, మురళి పొట్లూరి విజయ్, మాటూరి రంగనాథ్, రెడ్డి షణ్ముఖ, కంచర్ల సుధాకర్, రమాదేని వేణుబాబు, సూరపనేని గోపి, సూరపనేని సురేష్, అడపా రాఘవేంద్ర, సింగవరపు ప్రభాకర్, మసీముక్కు వేణు.. 3వ వార్డు ఇంచార్జి ఆడుసుమిల్లి శ్రీనివాసరావు, రామయ్య, బేతూ అండళ్ళు, పెద్దు వీరభద్రరావు.. జనసేన టౌన్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, బీజేపీ నాయకులు అంగడాల సతీష్, టిడిపి నాయకులు పర్వతనేని కృష్ణ ప్రసాద్, రవి, జి.వి.ఆర్, త్రిపురనేని శేషగిరి, ప్రభు, బుజ్జిబాబు, కుటుంబరావు, పొట్లూరి కృష్ణరావు, సత్యం, సయ్యద్ జబీన్, లింగం చిట్టిబాబు, కొలుసు రాజా, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, రెడ్డి షణ్ముఖ, వీరమాచినేని శైలజ, వీర్ల వెంకటేశ్వరరావు మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన జనరంజకం జన అభ్యుదయానికి పరమపద సోపానం

## -టిడిపి సీనియర్ నాయకులు మోరంపూడి రవిబాబు



**విస్సన్నపేట,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వంలో నాటి శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి తిరువూరులో ఆనాడు జరిగిన నాటి సీఎం జగన్మోహన రెడ్డి సభలో కట్లేరు బ్రిడ్జికి నిధులు మంజూరైనట్లు ఎన్నికల ముందు వాగ్దానం చేశారని తరువాత మాట్లాడింది లేదని విస్సన్నపేట మండలం టిడిపి సీనియర్ నాయకులు మోరంపూడి రవిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడికి వెళ్లే పిల్లలకు నాటి ప్రభుత్వంలో ఇంటికి ఒకరికే అమ్మ వడి పథకం అందిస్తే నేటి కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంటిలో ఎంత మంది చదువుకున్న అంతమందికి ఆర్థిక చేయూత అందించడం జరిగిందని ఆయన చెప్పారు. అధికారం లేకపోవడంతో కొందరు కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని గురువింద గింజ అడుగున ఉన్న తన నలుపు ఎరగనట్లు ప్రతి ఒక్కరూ వేదాల వల్లించటం విచారకరమన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్త ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నుండి ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అందించనున్నారని రైతులు,విద్యార్థులు, తెలుగింటి ఆడపడుచులు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారంటే ప్రధాన కారణం కూటమి ప్రభుత్వం జన రంజక పాలనకు దర్పణం అన్నారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాలో సొమ్ము జమ పడిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో డ్రైనేజీల నుండి వచ్చే మురుగు నీళ్లతో ఆనాడు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి కార్యాలయం మునిగిపోయిందని ప్రస్తుత శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అధికారంలోకి రాగానే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి తిరువూరు నగరపాలక సిగలో కొత్త సొగసులను అది ఆరోగ్య తిరువూరును అందించారన్నారు. ఎమ్మెల్యే సొంత ఖర్చులతో పంట కాలవల పూడికలు తీయించి రైతన్నల కుటుంబాలలో వెలుగులు పంచిన మనసున్న మహారాజు అన్నారు. ఈ సందర్భంగా తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావుకు జన్మదిన ఉత్సవ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మీడియా ముఖంగా చెప్పారు . వికలాంగులకు 6000, వృద్ధాప్య ఒంటరి మహిళ చేనేత గీతా దప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులకు 4000 ఎన్టీఆర్ భరోసా పింఛను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.

# ఆగిరిపల్లి మండల సహకార సంఘం చైర్మన్ గా పల్లగాని గంగాధర్..



**ఆగిరిపల్లి, ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం అగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా చిన్న ఆగిరిపల్లి గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు పల్లగాని గంగాధర్(స్వామి) పేరును తెలుగు దేశం పార్టీ తరఫున ప్రతిపాదించినటువంటి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ కొలుసు పార్థ సారధి గారికి మా హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాధ్యతను అంకితభావంతో నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ,టీడీపీ సీనియర్ నాయకులు మాదల సత్య కుమార్ , మాదల శివరాం ప్రసాద్ (బుజ్జి) ,చిట్టినేని శివరామ కృష్ణ , మడుపల్లి గోపాల్ ,పామర్తి నరసింహారావు ,చౌటపల్లి విక్టరీ , ఆరెపల్లి శ్రీనివాసరావు మరియు చిన్న ఆగిరిపల్లి తెలుగు దేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ పామర్తి రామాంజనేయ కుమార్ మరియు మండల తెలుగు దేశం మరియు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కృష్ణాజిల్లా గుడివాడ మండలం చౌటపల్లి గ్రామం లోని శాఖా గ్రంథాలయం నందు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఆర్ రాజ గారు.. గ్రంథాలయ నిర్వహకులు జి రత్నచంద్ర విద్యార్థిని, విద్యార్థులు వ్యాసరచన, చిత్రలేఖనం లో విజయవంతంగా పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ సిబ్బంది స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :

# రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ సెలక్షన్స్‌లో ఎంపికైన మాంటిస్సోరి ఇం.మీ. విద్యార్థులు



**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** జాతీయ క్రీడా దినోత్సవం 2025 సందర్భంగా ఈనెల ఆరో వ తేది (బుధవారం) రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శాప్ వారు నిర్వహించిన అండర్ 22 రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ సెలక్షన్స్ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు జరిగిన సెలక్షన్స్‌లో గుడివాడ మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. బాలుర విభాగం నందు ఎన్ బెనర్జీ, ఏ.శివ, మొదటి స్టాండ్‌బైగా జి. రాకేష్ లు బాలికల విభాగము నందు యమ్. జైబున్నీసా లు.. ఈ సందర్భంగా పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమంలో మాంటిస్సోరి మహిళా సంఘ కార్యవర్గ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, వ్యాయామోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, యమ్. అన్వేష్ లు ఎంపికైన విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు.

# అనధికార పార్కింగ్ వల్ల ఇబ్బందులు.. ప్రమాదాలు -డిఎస్పీ ధీరజ్ వినీల్



**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాలు ప్రకారం గుడివాడ డిఎస్పీ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో లారీ ఓనర్లు మరియు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ డీఎస్పీ ధీరాజ్ వినీల్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. వాణిజ్య వాహనాల చట్టబద్ధ వినియోగం, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించబడింది. వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఫిట్నెస్, పర్మిట్, పొల్యూషన్, బీమా వంటి డాక్యుమెంట్లు తప్పనిసరి అని తెలిపారు. మద్యం, మత్తుపదార్థాల వినియోగం తగదుబీ సురక్షిత డ్రైవింగ్ పాటించాలన్నారు. వాహనాలను అక్రమ రవాణా కార్యకలాపాలకు వినియోగించరాదని హెచ్చరించారు. అనధికారిక పార్కింగ్ వల్ల ప్రజలకు ఇబ్బందులు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయని, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాల్లో జిపియస్, రిఫ్లెక్టర్‌లు, బుకింగ్ వివరాలు, డ్రైవర్ ఐ.డి. తప్పనిసరిగా ఉండాలన్నారు. బీమా గడువు ముగిసిన వెంటనే రిన్యూవల్ చేయాలని సూచించారు. అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం డ్రైవర్లలో చట్టపరమైన అవగాహన పెంపొందించిందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్, గ్రామీణ సీఐ సోమేశ్వరరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సంఘ సభ్యులు మరియు లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతి



**పోదూరు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ప్రముఖ తత్వవేత్త, చిత్రకారుడు, భారత జాతీయ గీతం 'జన గణ మన' రచయిత అయిన రవీంద్రనాథ్ ఠాగూర్ ని మనమందరమూ నిత్యం స్మరించుకోవాలని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు స్కూల్ లో భారత జాతీయ గీత రచయిత అయిన రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతిని చింతలగరువు స్కూల్ నందు గురువారం నిర్వహించారు. ముందుగా ఠాగూర్ చిత్రపటానికి ముఖ్య అతిథిగా హాజరైన మామిడిశెట్టి బాబూరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అతిథి చెల్లంకి సత్తి బాబు, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, వనం భాను,ఈతకోట రాజు, సోంపల్లి వెంకటరావు మరియు విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

# మీడియేషన్ అనేది కక్షిదారులకు సువర్ణఅవకాశము..

## -పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం







**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం మీడియేషన్ ఫర్ ది నేషన్ (జాతికోసం – మధ్యవర్తిత్వం) లో భాగంగా మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ నందు మరియు శ్రీ గుత్తా రామకృష్ణయ్య టౌన్ హైస్కూలు నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలు స్వాతంత్ర్యదినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ ఈ మీడియేషన్ అనేది కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశం అని, దీనిని ఉపయోగించుకుని కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చునని, కక్షిదారులు సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎస్ స్కూల్ హెడ్ మాస్టారు శ్రీనివాసరావు, యస్‌జిఆర్‌కె స్కూలు హెడ్ మాస్టారు దేవిరెడ్డి శేష శ్రీనివాస్.. మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత రానివ్వం : ఎమ్మెల్యే రాము

● వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే..



**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి ఎరువుల కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు అందజేసిన యూరియా వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. కొందరు రైతులు సీజన్ మొత్తానికి సరిపడా యూరియా ఒకేసారి తీసుకోవడంతో మిగిలిన వారికి కొరత ఏర్పడడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము.. సాగు ఆధారంగానే విడతల వారీగా యూరియా అందించాలని అధికారులకు సూచించారు. సన్న, చిన్న కారు రైతుకు సైతం యూరియా అందించేలా చర్యలు తీసుకున్నామని, సోమవారం మరో విడత యూరియా అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే రాము తెలిపారు. సమస్యలు ఉంటే రైతాంగం నేరుగా నా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర వేర్ హౌసింగ్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి మరియు గుడివాడ గుడ్లవల్లేరు నందివాడ మండలాల వ్యవసాయ శాఖ ఏ.వోలు బి.అనంతలక్ష్మి, ఎల్.సునీల్, ఎన్.భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ క్రీడలలో రాణిస్తున్న డా॥కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు




**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆగస్ట్ 6వ తేదిన జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం 2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా సంఘం ఆధ్వర్యంలో గుడివాడ -ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 22 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ సెలక్షన్స్‌లో గుడివాడకు చెందిన డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థులు ఏ.జనవిక రక్ష, ఎన్.తేజస్వి పరలిక మరియు జి.గుణవర్షిణి (స్టాండ్ బై) మరియు 8 వ తరగతి విద్యార్థులు డి.ఆరాధ్య, కె.నిష్ఠ లు అద్భుతమైన ప్రతిభ కబరచి తదుపరి పోటీలకు ఎంపికయ్యారు. ఇంతటి ఘనవిజమైన ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను మరియు కోచ్ మడక సత్య అన్వేష్ లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# ఆటో, ట్రాక్టర్ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి.. ఇద్దరికి గాయాలు





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆటోను ఢీకొని ట్రాక్టర్ అదుపుతప్పి మునేట్లో పడిన ఘటన లో ఒక వ్యక్తి మృతి చెందగా, ఇద్దరికీ స్వల్ప గాయాలైన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామానికి చెందిన పెరుమామిళ్లపల్లి రాజు (43) గత కొంతకాలంగా గ్రామానికి చెందిన రైతు దగ్గర ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం సాయంత్రం మున్నేరు అవతలనున్న పంట పొలాలలో వ్యవసాయ పనులు ముగించుకొని కాజ్వే పైనుండి గ్రామంలోకి వస్తుండగా అనిగండ్లపాడు నుండి పెనుగంచిప్రోలు కు వస్తున్న ఆటో ట్రాక్టర్ ను తప్పించి ముందుకు వేగంగా రావడంతో అది గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ఆటోను ఢీ కొని ట్రాక్టర్ అదుపుతప్పి మూనేట్లో పడిపోయినది ట్రాక్టర్ మీద పడడంతో డ్రైవర్ రాజు ప్రమాద స్థలం లోనే మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న గన్నవరం దావీజు గ్రామానికి చెందిన పాలాది వెంకటేశ్వర్లు (70) ఆటో నుండి మునేరు లో పడిపోయాడు.అలాగే గ్రామానికి చెందిన మరో మహిళ బిట్ట, తలసిమ్మ(72) కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనం ద్వారా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స నిర్వహించారు. చనిపోయిన రాజును జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

## - తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ..

● గుడివాడ -16వ వార్డులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గుడివాడ 16వ వార్, కోతిబొమ్మ సెంటర్, ద్రోణాదుల వారీ వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో 1/8/2025 నుండి 6/8/2025 వరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, యుక్త వయస్సు పిల్లలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గురువారం ముఖ్య అతిథిగా పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అన్నారు. ముఖ్యంగా సమాజంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో తల్లులకు కల్గిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, ప్రాజెక్టు సూపర్ వైజర్ డి.కె. దుర్గ భవాని, సూపర్ వైజర్ జయంతి, యమ్.ఎస్.కె. రాధిక, ఏయన్‌యమ్ ఏ. పార్వతీ, అంగన్‌వాడీ టీచర్లు సిహెచ్ పద్మావతి కె. నాగమణి, ఆర్.యన్.వి.ఎస్ రావమ్మ, ఆశ వర్కర్లు సౌమ్య, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు. ఏరియాలోని గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు..



**గుడివాడ,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో గురువారం ముంబై కి చెందిన 'పైతాక్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెని మేనేజింగ్ డైరెక్టర్ తరుణ్ కుమార్, ప్రాజెక్ట్ లీడ్ రోహిత్ మరియు ఏ.ఎఫ్.ఎస్.ఎమ్.వి టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కో–ఫౌండర్ షేక్ మస్తాన్ వలి, బీ.టెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు సాఫ్ట్వేర్ డవలపర్ ఉద్యోగాలకై ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. విద్యార్థులకు వ్రాతపరిక్ష మరియు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 145 మంది డ్రైవ్ లో పాల్గొనగా కంప్యూటర్స్ విభాగం నుండి ఎనిమిది మంది, ఎలక్ట్రానిక్స్ నుండి ఒకరు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగం నుండి ఒకరు మొత్తం 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు తెలిపారు. వీరి వార్షిక జీతం నాలుగు లక్షల రూపాయలుగా కంపెనీ మేనేజర్లు నియామక పత్రాలను కళాశాల మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. నియామకం పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.ధనుంజయ రావు మరియు విభాగాధిపతులు అభినందించారు.

# పల్లెపాలెం హైస్కూల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి....



**కృత్తివెన్ను,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** జాతీయగీత రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారత జాతీయ గీతం "జనగణమన" రచయిత,కవి,కథా రచయిత,సంగీతకర్త,తత్వవేత్త,పండితుడు,చిత్రకారుడు అయిన రవీంద్రనాథ్ ఠాగూర్ కలకత్తా లో 1861 లో జన్మించి1941 ఆగస్టు 7వ తేదిన మరణించారని అన్నారు.రవీంద్రునిగా ప్రసిద్ధి చెందిన ఈయన రచన "గీతాంజలి " కావ్యానికి సాహిత్యం లో నోబుల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి అని అన్నారు.ఈయన స్థాపించిన శాంతినికేతన్ అనే విశ్వవిద్యాలయం లో అనేకమంది విద్యార్థులు విద్య నభ్యసించారని,సమాజంలో మార్పుకోసం ఎంతో ప్రయత్నించిన గొప్ప వ్యక్తి రవీంద్రనాథ్ ఠాకూర్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్,యేసు బాబు,రాజ్య లక్ష్మీ, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు...

# ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సుమారు రూ:31లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

● మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం రూ, వేల కోట్లు మంజూరు ● నిరుపేదల మెరుగైన వైద్యానికి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ● నూజివీడు నియోజకవర్గంలో ఇటీవల వైద్యం చేయించుకున్న 49 మంది కి గాను సుమారు,రూ:30,24,224.లక్షల చెక్కులను అందజేసిన మంత్రి




**నూజివీడు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిఅన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన 7 గురి కుటుంబాలకు గాను, రూ,6,08,832 లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505. లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటుంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటుంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటుంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీవల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టుకున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించిన మంత్రి కొలుసు పార్థసారథి,నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవల్లో నిబద్ధతే నిండు ప్రాణాలను కాపాడుతుంది

● మాతృ, శిశు మరణాలు నమోదు కాకుండా విధులు నిర్వర్తించాలి ● ఆశా నుంచి వైద్యాధికారి వరకూ క్రమశిక్షణతో పనిచేయాలి ● నిర్లక్ష్యం వహించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఆగష్టు 7 (వార్తాప్రభ) :** జిల్లాలో మాతృ, శిశు మరణాలు సంభవించకుండా ఆశా కార్యకర్త నుంచి వైద్యాధికారి వరకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో, క్రమశిక్షణతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ.. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మాతృ, శిశు మరణాల పర్యవేక్షణ, ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం మొదలు నమోదైన రెండు మాతృ, అయిదు శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ, వైద్యాధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించారు. మరణాలకు కారణాలను విశ్లేషించడంతో పాటు కుటుంబ సభ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి ప్రాణమూ అత్యంత విలువైనది.. తీసుకున్న చిన్నచిన్న జాగ్రత్తలే మాతాశిశు ప్రాణాలకు రక్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో గత అయిదేళ్ల కాలంలో నమోదైన మాతా, శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇలాంటి కారణాలతో భవిష్యత్తులో మరణాలు చోటుచేసుకోకుండా సమగ్ర కార్యాచరణను రూపొందించి, అమలుచేయాలని ఆదేశించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వీరు తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, అవసరమైన మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది కూడా పోషకాహారం పరంగా సలహాలు సూచనలు ఇవ్వాలని, నిర్దేశించిన సరుకులు సకాలంలో అందేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, హైరిస్క్ ఉన్న గర్భిణులపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిశువులకు టీకాలు కూడా సరైన విధంగా వేసేలా మార్గదర్శనం చేయాలన్నారు. మాతా, శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమల్లోనూ వైద్య సేవలు అందించే విషయంలోనూ ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, డిప్యూటీ డీఎంహెచ్వో డా. జె.ఇందుమతీదేవి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, వైద్య నిపుణులు, జీజీహెచ్ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ షోరూం శుభ ప్రారంభం



**తిరుపతి,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** సాయి సిల్క్స్ ( కళామందిర్ ) లిమిటెడ్ తమ కార్య కలాపాలను విస్తృతం చేయడంలో భాగంగా తమ సంస్థ యొక్క ప్రముఖ చీరల బ్రాండ్ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ను తిరుపతి, అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్ లో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ షోరూంను ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకర్త శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి మరియు టీటీడీ బోర్డు చైర్మన్ బీ.ఆర్ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వరమహాలక్ష్మి సిల్క్స్ డైరెక్టర్ రాజేష్ అన్నం మాట్లాడుతూ తమ సంస్థ యొక్క 70వ షోరూంను తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద స్వచ్ఛమైన కంచి పట్టుచీరలు, హ్యాండ్లూమ్, బనారస్, పటోల కోట, పైఠాని, కుప్పడం, ప్రీమియం ఎత్నిక్ మరియు అన్ని రకాల చీరలు అత్యంత తక్కువ ధరలకు లభిస్తాయని అన్నారు.తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటకలో, మరియు వివిధ బ్రాండ్ల రూపంలో మా కార్యకలాపాలు నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ 8వ షోరూం అని తెలిపారు. కాంచీపురంలో అతిపెద్ద షోరూం కలిగి ఉండటంతో పాటు సొంత మగ్గాలు, చేనేత కార్మికులు ఉండడంతో మార్కెట్లో మరెవ్వరు ఇవ్వలేని క్వాలిటీ మరియు ధరలు తమ బ్రాండ్ ఇవ్వగలుగుతుంది అని తెలిపారు. ఇటీవలే సాయి సిల్క్స్ ( కళామందిర్ ) లిమిటెడ్ ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే.

# చేనేత సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**పెడన,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ముందుగా స్థానిక సర్వోదయ చేనేత సహకార సంఘం నుండి బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహం వరకు చేనేత దినోత్సవ ర్యాలీ నిర్వహించిన కార్మికులు అధికారులు అనంతరం పోలవరపుపేట లోని సమావేశం మందిరం వరకు కొనసాగించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ సామాజిక ఆర్థిక అభివృద్ధికి చేనేత పరిశ్రమ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జూలై 7 2015లో ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించింది అని అన్నారు చేనేత రంగం దేశ అద్భుతమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా దేశంలో ఒక ముఖ్యమైన జీవనోపాధి వనరుగా ఉన్నదని చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులలో 70శాతం మంది మహిళలే కాబట్టి మహిళా సాధికారతకు ఈ రంగం ఎంతో కీలకం అని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలపై దృష్టి పెట్టిందని కృష్ణ ప్రసాద్ అన్నారు అందులో భాగంగానే చేనేత కార్మికుల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ని అలాగే త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు రూ.5 కోట్లను నేడు విడుదల చేయనున్నదని తెలిపారు. చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీ వలన మార్కెటినింగ్ కి ఇబ్బందిగా మారిందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వంమే భరించే విధంగా నిర్ణయం తీసుకుందని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమ అభివృద్ధికి, సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు చేనేత సంప్రదాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పరిశ్రమ అభివృద్ధి చేయడం కాపాడటం లక్ష్యంగా చేనేత యువ నేత కార్మికుల ప్రతిభను మరియు పనితనాన్ని గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి ఇతరులు వారిని ఆదర్శంగా అనుకరించేలా చేయాలనేది ప్రభుత్వం ఆలోచన అని అన్నారు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రాచీన వృత్తి కళా నైపుణ్యం కలిగిన చేనేత పరిశ్రమ కి ఒక గుర్తింపు కోసమే చేనేత దినోత్సవ కార్యక్రమం అని అన్నారు ప్రభుత్వ సహకారం తక్కువ ఉన్నపటికీ చేనేత కార్మికులు తమ వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారు . చేనేత పరిశ్రమ నిరుద్యోగ సమస్యను చాలా వరకు పరిష్కారానికి మార్గం గా నిలబడిందని అన్నారు సహకార సంఘాలు లకు మార్గదర్శకం చేనేత పరిశ్రమ అని అన్నారు చేతి నిండా పని ఉండాలి అందుకు సరిపడా వేతనాలు కార్మికులకు అందాలి అని అందుకు ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు ఎమ్మెల్యే మేము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిశ్రమ పెద్దలు కట్టా హేమసుందరమూర్తి భట్ట శివశంకర్ వాసు చేనేత జౌళి సహాయ సంచాలకులు సాయిప్రసాద్,చేనేత శాఖ అధికారులు తహసీల్దార్ కె అనిల్ మున్సిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్ రెడ్డి వివిధ చేనేత సంఘాల అధ్యక్షులు మేనేజర్లు కార్మికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చేనేత వస్త్రాలను ప్రదర్శించారు

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**-ఏపీ ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి**





**పెడన,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అంకితభావంతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి అధికారులకు సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన తన సిబ్బందితో గురువారం పెడన పట్టణం 14వ వార్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బంగ్లా స్కూల్) అదేవిధంగా బల్లిపర్రులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల కళాశాల, పెడన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాలల్లో వంట గదులు ఆహార పదార్థాల ముడి సరుకులు నిల్వ గది సంబంధిత రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బల్లిపర్రులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలకు సంబంధించి వసతి గృహంలో సరైన వసతులు లేవని భోజనం నాణ్యతగా లేదని నిద్రించుటకు గదులు ఇరుకుగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వాట్సాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఈ క్రమంలో ఆయన అధికారులు విద్యార్థులకు వేరువేరుగా చదివి వినిపించి వాస్తవాలపై విచారణ చేపట్టారు. అయితే విద్యార్థులు సమస్యలేవీ లేవని అధికారులు తమను బాగా చూసుకుంటున్నారని చైర్మన్ కు బదులు ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వారంలో మూడు రోజులు చికెన్ ఆరు రోజులు గుడ్డు భోజనంలో విద్యార్థులకు అందించాలని అదేవిధంగా సాయంత్రం స్నాక్స్ ఉదయం పాలు రాత్రి ఫ్రూట్స్ తప్పనిసరిగా అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల అభీష్టం మేరకు అల్పాహారం ఉప్మాకు బదులుగా ఎగ్ రైస్ ను మెనూలో మార్చి పిల్లలకు అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి భాగ్యలక్ష్మి హనుమంతరావు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ రుతమ్మ, వార్డెన్ లక్ష్మీ ప్రియదర్శిని తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

# రాష్ట్రస్థాయిఆటల పోటీలకు ఆగిరిపల్లి జడ్పీ విద్యార్థుల ఎంపిక



**ఆగిరిపల్లి,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ 10వ జూనియర్ (బాయ్స్ అండ్ గర్ల్స్) ఆట్యా పాత్య ఇంటర్ డిస్టిక్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ ఏబీఎం కాలేజ్ ఒంగోలులో జరుగు పోటీలకు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు (బాయ్స్) ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి.పుష్పలత తెలియజేశారు. ఈ పోటీలు ఆగస్టు 9,10 తారీకులలో జరుగుతుండగా ఈ ఆటల పోటీలకు మా పాఠశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది,గ్రామస్తులు పాల్గొని... శిక్షణ నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.శివ నాగేంద్రరావు, ఎన్.సుగుణరావులను ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు వివరములు... అక్షయ్ కుమార్, కేశవ, లిఖిల్ తేజ, సాయిరాం, జయసింహశ్రీనివాసరాజు, లిఖిత్, వినయ్, షఫీ, గోపీచంద్ గా తెలియజేశారు.

# చేనేతకు అంతర్జాతీయ ,జాతీయంగా ప్రత్యేక గుర్తింపు ఉంది...

**-ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్.**



**హైదరాబాద్,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి,గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి,గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ చేనేత కళాకారులు రూపొందించిన నూతన వస్త్రాలను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి చేనేత కళాకారులకు పురస్కారాలు అందించామన్నారు. చేనేత కార్మికులను గుర్తించి పురస్కారాలు అందించడంతో రాష్ట్రవ్యాప్తంగా చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక గుర్తింపు, గౌరవం లభించింది అన్నారు. ముఖ్యంగా భారతదేశ ప్రభుత్వం ద్వారా చేనేత అవార్డు గ్రహీతలకు పెన్షన్ పంపిణీ చేసామని అన్నారు. చేనేత రంగానికి సహాయ సహకారాలు అందించిన వారిని గుర్తించి మంత్రి చేతుల మీదుగా పురస్కారాలు ప్రధానం చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు, కళాకారులకు రాష్ట్రస్థాయిలో బతుకమ్మ, ఇన్సూరెన్స్ పలు పథకాలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులు ఎంతో సృజనాత్మకత తో నిర్మల్ జిల్లా ఆర్ట్ కళాకారుల పెయింటింగ్లు, పోచంపల్లి చీరలు, గోల్కొండ మల్టీ క్రాఫ్ట్ చీరలను ప్రారంభించామని, వీటితోపాటు త్రిలింగ చీరలను టెస్కో ఆధ్వర్యంలో ప్రారంభించామని శైలజా రామయ్యర్ అన్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా పండగలకు, శుభకార్యాలకు, దేవీ నవరాత్రులకు మహిళలు ధరించే పువ్వులు గల ప్రత్యేక శైలి చీరలను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని జాతీయంగా అంతర్జాతీయంగా పేరెన్నిక గన్నా తెలియా చీరలు, రుమాలు,ఇమ్ములు దుస్తులు, పీదాంబరి చీరలు, గొల్లభామ, రామప్ప, ఆర్మూరు ఎంతో పేరుగాంచాయని శైలజా రామయ్యర్ వివరించారు.

# ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయండి : యార్లగడ్డ



**గన్నవరం,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఈ నెల 15వ తేదీ నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నందున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ వసతి ముందస్తు ఏర్పాట్ల పై గన్నవరం డిపో మేనేజర్, సూపర్వైజర్లతో గురువారం సాయంత్రం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్లు, బస్ స్టాప్ ల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బస్టాండ్, బస్ స్టాప్ ల్లో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా తగినన్ని బెంచ్ లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించడంతోపాటు, తగిన విధంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ రూట్లో తిరుగుతున్న బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించి, దారిలో బస్సులు ఆగిపోకుండా చూడాలన్నారు. టాయిలెట్లను ఆధునికరించాలని, బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులను ఆపి ప్రయాణికులను బస్సులు ఎక్కించుకోవాలని యార్లగడ్డ సూచించారు. గన్నవరం డిపోలో మొత్తం 61 బస్సులు ఉండగా 54 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శివాజీ ఎమ్మెల్యే వెంకట్రావ్ కి వివరించారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**తిరుపతి,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగము నందు గత వారం రోజులుగా చిన్నపిల్లల తల్లులకు, వారి సహాయకులకు, తల్లిపాల ముక్యతను గురించి, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించి, ఎంతోమంది తల్లులకు బిడ్డ పుట్టినప్పుడు నుండి పాలు ఆవశ్యకతను వారికి వివిధ పద్ధతులలో తల్లిపాలు పట్టించడం ఎలా అనే విషయాన్ని వైద్యులు, వైద్య విద్యార్థులు, మరియు నర్సింగ్ విద్యార్థులు, ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు ముఖ్యత్వం గురించి, వాడ వాడలా, గ్రామాల వారీగా గత వారం రోజులుగా ప్రపంచ తల్లిపాలు దినోత్సవం నిర్వహించామని ఆయన తెలిపారు. గురువారము ముగింపు సమావేశంలో చాలామంది తల్లులు ఈ ఆవశ్యకత గురించి తెలుసుకోవడానికి ముందుకు రావడం, తల్లిపాలు ముఖ్యత్వం గురించి, చిన్నపిల్ల తల్లుల సహాయకులకు కూడా, ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ జయచంద్ర నాయుడు, డాక్టర్ అంజన్ కుమార్, వైద్యులు వైద్య విద్యార్థులు, మరియు నర్సింగ్ విద్యార్థులు తదుతరులు పాల్గొన్నారు.

# కోలవెన్ను కు నిఘా నేత్రం



**కంకిపాడు,ఆగష్టు 7 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను గ్రామంలో గురువారం సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు కార్యక్రమాన్ని సర్పంచ్ చోరగుడి సురేష్, ఉప సర్పంచ్ కంచర్ల చిన్ని, పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు నుంచి సుమారు లక్ష రూపాయలు వ్యయంతో గ్రామానికి నాలుగు దిక్కులు, రద్దీగా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో గ్రామంలో వరుసగా దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో కంకిపాడు పోలీస్ శాఖ వారు విజ్ఞప్తితో కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మల జగదీష్, అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188